

# అంతర్ ధన శతకము

## (జ్ఞాన ధన శతకము)


<u>రచయిత</u>

**ధన్వంతరి** M.Sc

రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం సభ్యుడు

శ్రీకాకుళం జిల్లా



<u>ప్రచురించిన వారు</u>

**రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం**

(Regd.No.: 309/2015)

త్రైత శకము–38   ప్రథమ ముద్రణ : మే –2016

ప్రతులు : 1000   **వెల : 45 /-**

## ఇందూ జ్ఞానవేదిక ప్రచురణలు

01) త్రైత సిద్ధాంత భగవద్గీత.
02) ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.
03) ధర్మము-అధర్మము.
04) ఇందుత్వమును కాపాడుదాం.
05) యజ్ఞములు (నిజమా-అబద్దమా?).
06) దయ్యాల-భూతాల యదార్థసంఘటనలు.
07) సత్యాన్వేషి కథ.
08) మంత్రము-మహిమ (నిజమా-అబద్దమా?).
09) శ్రీకృష్ణుడు దేవుడా! భగవంతుడా!!
10) గీతా పరిచయము (తె/ఇ).
11) కలియుగము (ఎప్పటికీ యుగాంతము కాదు).
12) జనన మరణ సిద్ధాంతము.
13) మరణ రహస్యము.
14) పునర్జన్మ రహస్యము.
15) త్రైతాకార రహస్యము (త్రైతాకార బెర్ముడా).
16) కథల జ్ఞానము.
17) సామెతల జ్ఞానము.
18) పొడుపు కథల జ్ఞానము.
19) తత్త్వముల జ్ఞానము.
20) తిట్ల జ్ఞానము-దీవెనల అజ్ఞానము.
21) గీతం-గీత (పాటల జ్ఞానము).
22) తత్త్వార్థ బొమ్మల జ్ఞానము.
23) దేవాలయ రహస్యములు (తె/ఇ/క).
24) ఇందూ సాంప్రదాయములు.
25) మన పండుగలు (ఎలా చేయాలో తెలుసా?).
26) జ్యోతిష్యశాస్త్రము (శాస్త్రమా-అశాస్త్రమా?).
27) తల్లి తండ్రి.
28) గురు ప్రార్థనామంజరి.
29) త్రైతారాధన.
30) సమాధి.
31) ప్రబోధ.
32) సుబోధ.
33) ప్రసిద్ధి బోధ.
34) సుప్రసిద్ధి బోధ.
35) సిలువ దేవుడా?
36) దేవుని గుర్తు-963.
37) మతము-పథము.
38) ఇందువు క్రైస్తవుడా?
39) ఆత్మలింగార్థము.
40) నాస్తికులు-ఆస్తికులు.
41) గుత్తా.
42) ప్రబోధ తరంగాలు.
43) త్రైత సిద్ధాంతము.
44) రూపము మారిన గీత.
45) ద్రావిడ బ్రాహ్మణ.
46) తీర్పు.
47) కర్మ పత్రము.
48) ప్రవక్తలు ఎవరు?
49) ధర్మశాస్త్రము ఏది?
50) వార్తకుడు-వర్తకుడు.
51) దేవుని చిహ్నము.
52) ఏది నిజమైన జ్ఞానము?
53) నిగూఢ తత్త్వార్థ బోధిని.
54) ప్రబోధానందం నాటికలు.
55) మత మార్పిడి దైవద్రోహము.
56) మతాతీత దేవుని మార్గము.
57) హేతువాదము-ప్రతివాదము.
58) నీకు నా లేఖ.
59) జీహాద్ అంటే యుద్ధమా?
60) త్రైతశక పంచాంగము.

61) త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక ఘంటు.
62) దేవుని జ్ఞానము కబ్జా అయ్యింది.
63) అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు.
64) మరణము తర్వాత జీవితము.
65) ఏ మతములో ఎంత మతద్వేషము?
66) హిందూ మతములో సిద్ధాంతకర్తలు.
67) మూడు గ్రంథములు, ఇద్దరు గురువులు.
68) ప్రతిమ × విగ్రహ-దైవము × దెయ్యము.
69) స్వర్గము ఇంద్రలోకమా!-నరకము యమరాజ్యమా!!
70) ఒక మాట మూడు గ్రంథములు.
**71) ప్రథమ దైవగ్రంథము భగవద్గీత.**
**72) మధ్యమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**73) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**74) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు (రెండవ భాగము)**
75) లు అంటే ఏమిటి? (తెలుగు)
76) ఆదిత్య.
77) చెట్టుముందా! విత్తుముందా?
78) ఒక్కడే ఇద్దరు.

## ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ

1. అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు. 2. ఖుర్ఆన్‌లో ఆణిముత్యాలు.
3. అంతిమ దైవగ్రంథములో అర్థాలు-అపార్థాలు. 4. జకాత్ (ఆర్థిక సేవ).
5. అంతిమ దైవగ్రంథములో జ్ఞాన రత్నాలు. 6. షరియతా-జ్ఞానమా.
7. అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు. 8. ఖుదా-అల్లాహ్. 9. రెక్కల గుఱ్ఱము.
10. చంద్రుడు-నక్షత్రము.

## సువార్త క్రైస్తవ సంఘం

1. సువార్త బైబిలు. 2. దేవుని మార్గము-మన ప్రయాణము.
3. మత్తయి సువార్త మర్మాలు. 4. మతాలన్నిటికి ప్రాథమిక జ్ఞానము.
5. మత ధిక్కారము కాదు-సత్యగ్రాహితము. 6. పాప క్షమాపణ ఎలా కలదు?
7. ముందు చూపు.

## ద్రావిడ శ్రేష్ఠి సంఘం

1. సంఖ్య లో అంఖ్య

## రావణ బ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం

1. త్రైత సిద్ధాంత పరిశీలన
2. త్రైత సిద్ధాంతం సూపర్ సైన్స్
3. కాలజ్ఞానములో ఆనంద గురువు.
4. అంతర్ ధన శతకము (జ్ఞాన ధన శతకము)

## 04 యోగీశ్వరుల వారి సంచలనాత్మక త్రిమత ఆధ్యాత్మిక ప్రసంగములు

*DVD'S*

01. సంతకము.
02. సాంప్రదాయము.
03. త్రైతశకము.
04. కోడిపుంజు-పాదరసము.
05. యుగము-యోగము.
06. నైజం-సహజం.
07. ఆత్మకు వెంట్రుక గుర్తు.
08. పైత్యం-సైత్యం.
09. శైవము-వైష్ణవము.
10. ఇందూ మహాసముద్రము.
11. సృష్ఠి-సృష్ఠికర్త.
12. కాయ-పండు-కాయ.
13. జ్ఞానము-విజ్ఞానము.
14. వార-మాస-వత్సర.
15. సేకూవలి-కూలిసేవా.
16. ధర్మము-అధర్మము.
17. ఏక్‌నిరంజన్-అలక్‌నిరంజన్.
18. గురువులేని విద్య గ్రుడ్డివిద్య.
19. బట్టతల.
20. భగవంతుడు.
21. ద్రావిడులు-ఆర్యులు.
22. ప్రభువు-ప్రభుత్వం.
23. భూతం-మహాభూతం.
24. ప్రభు-ప్రజ.
25. యాదవ్.
26. పుస్తకము-గ్రంథము.
27. వెలుగుబంటు.
28. ప్రకృతి-వికృతి.
29. మాట-మందు.
30. ఏకత-ఏకాగ్రత.
31. హరికాలు-హరచేయి.
32. పుట్టగోసి-మొలత్రాడు.
33. 1 2 3 గురుపౌర్ణమి.
34. చమత్కార ఆత్మ.
35. క్షమించరాని పాపము.
36. మాయకుడు-అమాయకుడు.
37. మరణము-శరీరము.
38. ఎదమీదముద్ర-తల్లి తండ్రి గుర్తు.
39. ద్వితీయుడు-అద్వితీయుడు.
40. బయటి సమాజం-లోపలి సమాజం.
41. సేవా శాతము.
42. ప్రపంచ శ్రద్ధ-పరమాత్మ శ్రద్ధ.
43. శ్రీకృష్ణాష్టమి.
44. దేవుని జ్ఞానము-మాయ మహత్యము
45. తల్లి తండ్రి.
46. తల్లి తండ్రి-గురువు దైవము.
47. సమాధి.
48. మతము-పథము.
49. కలియుగము.
50. దివ్యఖురాన్-హదీసు.
51. పుట్టుట-గిట్టుట.
52. తల్లి.
53. గోరు-గురు.
54. కర్మ మర్మము.
55. ఆత్మ.

*DVD'S*

56. తాత.
57. గురుపౌర్ణమి.
58. ఇందువు-హిందువు.
59. శ్రీకృష్ణజన్మ మధుర.
60. ఆత్మపని.
61. కర్మ లేని కృష్ణుడు-
    కర్మ ఉన్న కృష్ణుడు.
62. త్రైత సిద్ధాంతము.
63. సహజ మరణం-
    తాత్కాలిక మరణం.
64. స్త్రీ-పు / లింగము.
65. దేశం మోసం-దేహం మోహం.
66. యోగీశ్వరుల జన్మదిన సందేశము.
67. జీర్ణ+ఆశయము.
68. మేఘం ఒకభూతం-
    రోగం ఒకభూతం.
69. దేవునికి మతమున్నదా?
70. ఇచ్ఛాధీన కార్యములు-
    అనిచ్ఛాధీన కార్యములు.
71. ఏది ధర్మము?
72. అధర్మ ఆరాధనలు.
73. మూడు పుట్టుకలు-రెండు జాగాలు.
74. పుట్టినరోజు ఎవ్వరికీ రాదు.
75. నిదర్శ - నిరూప.
76. నటించే ఆత్మ.
77. సంచిత కర్మ.
78. గురువు ఎవరు?
79. శ్రీకృష్ణుడు ఎవరు?
80. సుఖము-ఆనందము.
81. టక్కుటమారా, ఇంద్రజాల
    మహేంద్రజాల, గజకర్ణ, గోకర్ణ.
82. భయం.
83. దశ-దిశలు.
84. ఆడించే ఆత్మ.
85. స్వార్థ రాజకీయం (స్వ+అర్థ రాజకీయం)
86. మూడు నిర్మాణాలు-ఒక పరిశుభ్రత.
87. ఏది శాస్త్రము?
88. తెలుగులో మూడు-ఆరు-తొమ్మిది.
89. 6-3=6.
90. గుర్తింపబడనివాడు గురువు.
91. జ్ఞానము దగ్గర జాగ్రత్త!
92. చంద్రాకారము (బట్టతల).
93. మతములలో పవిత్రయుద్ధము.
94. మూడు గ్రంథములు.
95. ఏడు ఆకాశములు.
96. దైవగ్రంథము
97. జ్ఞానము కబ్జా అయ్యింది!
98. భక్తి-భయము.
99. జ్ఞానశక్తి.
100. కాలజ్ఞాన వాక్యములు.
101. అర్థము-అపార్థము.
102. తోలేవాడు.
103. గురు చిహ్నం.
104. భక్తి-శ్రద్ధలు.
105. దేవుడు ఇద్దరా! ఒక్కరా!!
106. పురుషోత్తమ.
107. మతద్వేషము.
108. నీ వెనుక వాడు.
109. గ్రంథము - బోధ.
110. ఆట - దోబూచులాట.
111. ప్రజలు - మానవులు.
112. ఆస్తి - దోస్తి.
113. దంతము-అంతము
114. ఆధ్యాత్మిక ప్రశ్నలు - జవాబులు.

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

## ప్రబోధాశ్రమము (శ్రీకృష్ణమందిరము)

చిన్నపొడమల (గ్రా), తాడిపత్రి (మం), అనంతపురం (జిల్లా) A.P.
Cell : 98665 12667, 99516 75081, 94903 63038.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
అనంతపురము టౌన్, A.P.
Cell : 97059 59390, 99855 80099

**కె.లక్ష్మీనారాయణాచారి** (ప్రెసిడెంట్)
మార్కెట్‌స్ట్రీట్, ధర్మవరం,
అనంతపురం (జిల్లా),
Cell : 94405 56968,
92900 12413, 94406 01136.

**బి. ఆదిశేషయ్య** (టీచర్) (ప్రెసిడెంట్)
గుత్తి, అనంతపురం జిల్లా
Cell : 9491362448, 7382986963.

**పి. ఆదినారాయణ** (ప్ర.సభ్యుడు)
ముద్దిరెడ్డి పల్లి (గ్రా॥), అనంతపురం (జిల్లా).
Cell : 9440745800, 7259851861.

**ఎ. నాగేంద్ర** (ప్రెసిడెంట్)
క్రొత్త చెరువు (గ్రా,మం)
అనంతపురం జిల్లా. Cell:9493622669
9959316410, 9949995090.

**టి.వి. రమణ** (ప్రెసిడెంట్)
ముదిగుబ్బ (గ్రా) అనంతపురం జిల్లా
Cell : 9440980036, 07406039453.

**పి. నాగయ్య** (ప్ర.సభ్యుడు)
వీకర్ సెక్షన్ కాలనీ, కర్నూలు టౌన్
Cell : 9440244598, 9849303902

**ఇందూ జ్ఞానవేదిక** (Head Office)
చైతన్యపురి,దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రం, Cell:94910 40963,
90329 63963, 98485 90172.

**కె.వెంకటేశ్వర్లు** (ప్ర.సభ్యుడు)
నందికొట్కూరు, కర్నూలు జిల్లా
Cell : 9440047256, 9701956599

**కె.అశోక్‌బాబు** (టీచర్) (ప్రెసిడెంట్)
రామాపురం (గ్రా), వి.కోట (మం).
చిత్తూరు జిల్లా. Cell : 9440305700

**వి. రామక్రిష్ణన్** (వైస్ ప్రెసిడెంట్)
కుప్పం, చిత్తూరు జిల్లా.
Cell : 96527 55110

**డి. బాలాజీ** (వైస్ ప్రెసిడెంట్)
బంగారు పాళ్యం (గ్రా), చిత్తూరు జిల్లా.
Cell : 9985483241, 7396077408.

**బాలం లక్ష్మీనరసింహులు** (ప్రెసిడెంట్)
మదనపల్లి, చిత్తూరు జిల్లా.
Cell : 9440825533, 8519938999.

**వై. రేణుక దేవి** (ఇ.సభ్యులు)
పద్మావతినగర్, తిరుపతి టౌన్,
చిత్తూరు జిల్లా.
Cell : 9491773455, 9032903955.

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

**డా॥యం. వెంకటేశ్వర రావు** (ప్రెసిడెంట్) MD (acu)
శాంతినగర్, నెల్లూరు జిల్లా.
Cell : 9440615064, 9246770277.

**టి. వీరనారాయణ రెడ్డి** (ప్ర.సభ్యుడు)
బట్టేపాడు గ్రా॥ ఆత్మకూరు మం॥,
నెల్లూరు జిల్లా.
Cell : 9494618322, 8374923363

**అనమల మహేశ్వర్** (ప్రెసిడెంట్)
చవటపాల్యం (గ్రా), నెల్లూరు జిల్లా.
Cell : 9494631664, 9490809181, 8106065300.

**రౌతు శ్రీనివాసరావు** (ప్రెసిడెంట్)
ఏటుకూరు రోడ్, దర్గామాన్యం,
గుంటూరు జిల్లా.
Cell : 9948014366, 9052870853

**ఘడియం. పెద్దరెడ్డి** (ప్ర.సభ్యుడు)
నరసరావుపేట, గుంటూరు జిల్లా
Cell : 9989204097, 9849555738

**నర్రా శ్రీనివాస్ రెడ్డి**
కంభం (మం), ప్రకాశం జిల్లా.
Cell : 9849883261, 8142853311,
8187084516.

**చెన్న ఆంజనేయులు** (కరెస్పాండెంట్)
జ్ఞానోదయ హైస్కూల్, ఇటిక్యాల,
రాయికల్ మం॥, కరీంనగర్ (జిల్లా)
Cell : 95507 97782, 95538 30871

**టి. ఉదయకుమార్** (ప్రెసిడెంట్)
భీమవరం వన్‌టౌన్, పశ్చిమ.గో.జిల్లా
Cell : 99482 75984, 73864 33834.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
విశాఖపట్టణము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
Cell : 76749 79663, 94400 42763,
89777 13666, 92478 26253.

**ఎన్.బి. నాయక్** (ప్ర.సభ్యుడు)
పెదమడక, అగనంపూడి,
విశాఖపట్నం (జిల్లా), Cell : 73964 92239,
92483 15309, 73862 12589.

**వి.సి.వర్మ (గురూజీ) ఆనందాశ్రమము**
మజ్జివలస (గ్రా, పోస్టు), భీమిలి
(మం), విశాఖపట్నం (జిల్లా).
Cell : 94415 67394, 9502 172711.

**వి. శంకర రావు** (టీచర్) (ప్రెసిడెంట్)
అశోక్‌నగర్, విజయనగరము (జిల్లా).
Cell : 9703534224, 9491785963.

**డా॥బి. ధర్మలింగాచారి** (ప్ర.సభ్యుడు)
శ్రీ కనక మహాలక్ష్మి క్లినిక్,
(S కోట), విజయనగరము (జిల్లా).
Cell: 08966-275208, 9704911737

**తులసీ రావు**
Opp. T.T.D కళ్యాణమండపం,
విజయనగరము (జిల్లా).
Cell : 9441878096, 9030089206.

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

**యస్. అనిల్‌కుమార్**
కాకినాడ టౌన్, తూర్పు గోదావరి జిల్లా
Cell:9866195252,
9640526520, 7396038888

**బండారు సత్యనారాయణ**
మామిడి కుదురు (మం),
తూ.గోదావరి జిల్లా, Cell:95535 07141,
84669 20419, 94902 95577

**ఎన్.వి. రామకృష్ణ** (ప్ర.సభ్యుడు)
బొద్దాం (గ్రా), రాజాం (మం),
శ్రీకాకుళం (జిల్లా).
Cell : 9494248963, 9959779187.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
మల్లిగాం (గ్రా), కొత్తపేట్ (పో),
రాయగడ (జి), ఒడిశా (రాష్ట్రం)
09437527499, 09437527470, 09437975781

**షఫీ షేక్** (Vice President, K.I.S.S)
చెన్నై, తమిళనాడు రాష్ట్రం.
Ph:09445554354.

**షేక్ ఇబ్రహీం** (K.I.S.S Member)
కర్నూల్ టౌన్, ఆం.ప్ర. Ph:70950 08369

**యం. అల్లీపీర్** (K.I.S.S Member)
మడకశిరా, అనంతపురం జిల్లా, ఆం.ప్ర.
Cell : 89780 58081

**షేక్ అమీర్ అలీ** (President, K.I.S.S)
నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
Cell : 9505768181

**యం. జైరాంనాయక్**
పద్మావతి కాలనీ,
మహబూబ్‌నగర్ టౌన్.
Cell :70321 74830, 90009 16419

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
కొత్తకోట (మం), మహబూబ్‌నగర్ (జిల్లా).
Cell : 87905 58815,
9440655409, 9701261165.

**యం. మురళి**
జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా.
Cell : 97057 16469

**పోటు వెంకటేశ్వర్లు (గురూజీ)** (ప్రెసిడెంట్)
హుజూర్‌నగర్, నల్గొండ జిల్లా.
Cell : 9848574803, 9866423853.

**బి. దేవేందర్**
సీతానగర్, భువనగిరి టౌన్,
నల్గొండ జిల్లా. Cell : 7680065963
9704885964, 9848741703.

**ఇ. శ్రీనాథ్ శ్రేష్ఠి**
గణేష్ స్ట్రీట్, జనగాం, వరంగల్ జిల్లా.
Cell : 9573552963, 8096958359.

**ఎ. రాఘవేంద్ర శ్రేష్ఠి**
శ్రీకృష్ణా ఫార్మా, కాలేజీ రోడ్,
హోస్పేట, బళ్ళారి జిల్లా,
కర్ణాటక రాష్ట్రం.
Cell : 097318 16452, 096111 33635.

**A.V. LAKSHMI NARAYANA**
San Antonio, TEXAS, U.S.A
+1(210) 714 9696, +1(210) 527 3436

**K.SIVA KRISHNA**
Atlanta, GEORGIA, U.S.A
+1(404) 551 3297, +1(470) 658 7635

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయము | | పుట సంఖ్య |
|---|---|---|---|
| | ముందుమాట | --- | 13 |
| 01. | గురువులుండరు యిల గురువుండు ఒక్కడు | --- | 15 |
| 02. | దేవుడన్న పదము దేవులాడగ బుట్టె | --- | 15 |
| 03. | అణువు అణువులంద్రు అజ్ఞానులందరు | --- | 16 |
| 04. | హేతువాద మందు హేతుబద్ధత యేది? | --- | 16 |
| 05. | కన్నుజూడలేదు కాంతిలేకుండగా | --- | 16 |
| 06. | మంత్ర తంత్రములకు మహిమ లేదందురు | --- | 17 |
| 07. | జీవిలోన జీవం జేరినెట్లొ తెలియదు | --- | 17 |
| 08. | భగవద్గీత యందు గలదు పరమ సిద్ధాంతంబు | --- | 18 |
| 09. | త్రయిత రూప ముండు త్రయితంబు యెల్లను | --- | 18 |
| 10. | భాష విడిచి పెట్టి భావమంబు జూడయా | --- | 18 |
| 11. | బాహ్యపూజ కన్న భావ యోగము మేలు | --- | 19 |
| 12. | సకల జీవుల తండ్రి సాక్షి పరమ ఆత్మ | --- | 19 |
| 13. | దేహ గూటిలోన దేహి అమరెనట | --- | 20 |
| 14. | ధనము కొల్లగొట్టి ధరణి మేడలుగట్టి | --- | 20 |
| 15. | పరిధి లేనె లేదు పరమ ధామమునందు | --- | 20 |
| 16. | ఎన్ని జన్మలెత్తి ఏమి లాభమ్మురా | --- | 21 |
| 17. | కాయమురిగె వరకు కామోపభోగమ్ము | --- | 21 |
| 18. | ఇచ్ఛ కలిగియున్న ఇచ్ఛ లేక అయిన | --- | 22 |
| 19. | ముక్తి విద్యయనుచు ముచ్చటించు జనులు | --- | 22 |
| 20. | వెర్రి కూతలేల విభుని గమ్యము జేర | --- | 22 |
| 21. | మనసుయున్న వాడు మనిషి తానుయగును | --- | 23 |
| 22. | పుణ్యమొసగు నీకు పుడమి స్వర్గసుఖము | --- | 23 |
| 23. | పదవు లెన్ని యున్న పరమ పదవి మిన్న | --- | 24 |
| 24. | కాలమనగనేమి ఘనుడు దైవమగును | --- | 24 |
| 25. | పాదరసము యనుచు ప్రముఖు లేల పలికె | --- | 24 |
| 26. | మేఘ బలము దెలియ మేధావులేరయా? | --- | 25 |

## విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయము | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 27. | వెదకు కుక్క చెప్పు వినువీధిలోనైన | --- | 25 |
| 28. | పందికేల యిలన పాయసాన్నంబులు | --- | 26 |
| 29. | త్రాణ గలది యిలన త్రయిత సిద్ధాంతంబు | --- | 26 |
| 30. | అఖిల పర్యముందు అఖిలాత్ముడతను | --- | 26 |
| 31. | అంధకారమందు అమరె జీవపరిధి | --- | 27 |
| 32. | గుణము గుణములనగ గుణియించబడును | --- | 27 |
| 33. | పనులయందు యెవరు పతులు కారు | --- | 28 |
| 34. | విశ్వచిత్ర రచన విభుడు జేసెను రూఢి | --- | 28 |
| 35. | అంత్య సమయమందు అతడేమి తలుతునో | --- | 29 |
| 36. | నరుడు పొందు, కర్మ నైచ్య అహము వల్ల | --- | 29 |
| 37. | పోల్చ తగము గురుని పోలికలెంచంగ | --- | 29 |
| 38. | గురువు లేని విద్య గ్రుడ్డి విద్యయగును | --- | 30 |
| 39. | తపము జేయ జీవి తానుఅవడు యోగి | --- | 30 |
| 40. | విత్తుయందు గలదు విసరణముగ చెట్టు | --- | 31 |
| 41. | మెదడు జేయునంట మేథస్సు పనులంట | --- | 31 |
| 42. | క్రియలు చేయవలెను కర్తవ్యయంబుగా | --- | 32 |
| 43. | మూర్ఖజనుల కేల మూలమెరుగు బోధ | --- | 32 |
| 44. | కర్మ వలన పనులు కవకవ జరగంగ | --- | 32 |
| 45. | చెట్టు ఊర్థ్వ జీవి చెనకు బెరుగును | --- | 33 |
| 46. | ఆదరించు నీవు అవని దేవతలను | --- | 33 |
| 47. | సృష్ఠికర్త లేక సృష్ఠి ఎట్లు జరిగె? | --- | 34 |
| 48. | భూతములకు బీజం భూపతి తానగు | --- | 34 |
| 49. | యజ్ఞ దాన వేద తపము పుణ్యమరయ | --- | 34 |
| 50. | అంత ఉంది యంద్రు ఆయుస్కాంత శక్తి | --- | 35 |
| 51. | ధనము కంటే గొప్ప ధర్మ విధానము | --- | 35 |
| 52. | ఆత్మ దేహమంత అణిగి మణిగియుండె | --- | 36 |
| 53. | హారమందు దాగి దారమున్నట్లు | --- | 36 |

## విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయము | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 54. | మంత్ర దివ్య మహిమ మాంత్రికునికి గల్ద | --- | 36 |
| 55. | అంతు లేదుగాన ఆకాశమందురు | --- | 37 |
| 56. | పరమ ఆత్మనుండి ప్రకృతి జనియించె | --- | 37 |
| 57. | భోగి మంటలనగా భోగంబు గాల్చంగ | --- | 38 |
| 58. | మాయ నిన్ను జార్చు మహిన గతులయందు | --- | 38 |
| 59. | గురువుఅగును మూలము గుహ్యకాలమునకు | --- | 38 |
| 60. | మనస్సు బుద్ధి అహము మనుజునందు గలవు | --- | 39 |
| 61. | ధనము హక్కు ఇచ్చు మనను గనిన తండ్రి | --- | 39 |
| 62. | చేటు లేని మందు చేతబట్టె గురువు | --- | 39 |
| 63. | పరమ గుహ్యమైన పరమాత్మ దెలియగ | --- | 40 |
| 64. | వెదకి కానలేరు దేవదేవుని మీరు | --- | 40 |
| 65. | దేవుడు లేక యున్న దేహంబు నిలువదు | --- | 40 |
| 66. | ఎవ్వరయిన నేమి ఎక్కడయిన నేమి? | --- | 41 |
| 67. | ఎన్ని దేహములైనను ఏ ప్రాణులైనను | --- | 41 |
| 68. | దేహ మస్థిరములు దేహి సత్యమగును | --- | 42 |
| 69. | మనసు నిలువకున్న మనిషి గెలువలేడు | --- | 42 |
| 70. | జ్ఞాని జెప్ప వినని నరుడు మూర్ఖుడగును | --- | 42 |
| 71. | మతము లెన్ని అయిన పథము యొక్కటి యుండు | --- | 43 |
| 72. | మాటలాడ వచ్చు మహిన ఎన్నైన | --- | 43 |
| 73. | రవ్వ అంత జీవుడు రాట్నమందు గలడు | --- | 44 |
| 74. | మతము మారు నీకు మతియు గతియు లేదు | --- | 44 |
| 75. | మూడు గీతలు గలవు మూల గురుతుయందు | --- | 44 |
| 76. | కర్మ తొలగిపోదు కష్ట విధములైన | --- | 45 |
| 77. | అవని వచ్చునంట ఆనంద గురువంట | --- | 45 |
| 78. | ధర్మమునకు గ్లాని దాపురించిన రోజు | --- | 46 |
| 79. | ధనము ధనముటంచు ధరణి ఆశలమీద | --- | 46 |
| 80. | నిక్కమైన దారి నింగి పోలియుయుండె | --- | 46 |

## విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయము | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 81. | సోమ జ్ఞాన దారి సొంపుగా నడిచేను | --- | 47 |
| 82. | తిండి వలన పెరుగు తిరుగు శరీరంబు | --- | 47 |
| 83. | దేహ శుద్ధి గల్గు దేహ స్నానము వల్ల | --- | 48 |
| 84. | మూడు గీత లమరె ముచ్చట అ(హ)ం చేత | --- | 48 |
| 85. | అన్న మేలనయ్య ఆకలియే లేక | --- | 48 |
| 86. | కుంభి నుద్ధరింప వచ్చె కృష్ణ విభుడు | --- | 49 |
| 87. | చీకటొకటి గలదు చిక్కనైయుండగా | --- | 49 |
| 88. | తెలిసి ఉన్న దాని తెలియలేకుందురు | --- | 49 |
| 89. | గుణములన్న గాని గుణ అతీతుడువాడు | --- | 50 |
| 90. | ఉచ్ఛ నీచ గతులు ఉండు పుడమినందు | --- | 50 |
| 91. | బోధ వినియు దెలుప బోధకుడగుతాను | --- | 51 |
| 92. | చేట గలదు చేత చేటు చెయ్యగ నీకు | --- | 51 |
| 93. | చౌరయ గలదు ఒంటె సూది బెజ్జమునందు | --- | 52 |
| 94. | గుణము గలదు సింహగుణము పోలి తలలో | --- | 52 |
| 95. | సాధు కాదు అనుచు సంతమందురు | --- | 52 |
| 96. | త్రయిత గీత గలదు త్రయిత చిహ్నములుగ | --- | 53 |
| 97. | గురువు వచ్చె యిలన గుట్టురట్టులు జెప్ప | --- | 53 |
| 98. | అహము కలిగి జీవి అన్ని మూటలు పెంచి | --- | 54 |
| 99. | మూడు గుణములమరె ముచ్చటగ తలన | --- | 54 |
| 100. | జీవకణములందు జీవి బలముయేది | --- | 55 |
| 101. | ఉరుము యందు గలదు ఉత్తమ జ్ఞానము | --- | 55 |
| 102. | రక్షక భటులంచు రక్షింప జనులను | --- | 56 |
| 103. | గడ్డి గుడ్డి మేసి గట్టు జేరగలేక | --- | 56 |
| 104. | మ్రొక్కు చుంటి నేను ముదముతోడ గురుని | --- | 57 |
| 105. | ఎన్ని జన్మలెత్తి ఏమి ఫలమురా? | --- | 57 |
| 106. | వివిధ నిధులు గల్గు విధి వలన యిలన | --- | 57 |
| 107. | జనన మరణ ఘటన జాగులేక జరుగు | --- | 58 |
| 108. | చావు చావు అనిన జడిచి పోదురుగాక | --- | 58 |
| | చివరి మాట | --- | 59 |

# ముందు మాట

## ముందుగా శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి పాద పద్మములకు సాష్టాంగ దండ ప్రణామములు అర్పిస్తున్నాను.

జ్ఞాన అన్వేషకులారా! త్రైత సిద్ధాంతము సృష్టి మొదటనే తెలియ బడిన జ్ఞానము. అది ఒకప్పుడు వజ్రమువలె దేదీప్యమానంగా ఉండేది. కానీ కాలానుగుణముగా ఆ వజ్రము మట్టిలో కలిసిపోయింది. మరలా దానిని మట్టినుండి తీసి, ఇది వజ్రమంటే నమ్మరని, దానిని సానబెట్టి దాని వెలుగును మనందరికీ చూపించ వచ్చిన వారు **శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు.** ఒక్కసారిగా మనందరి కళ్ళు ఆ వజ్రపుకాంతిని చూడలేక మూత పడుతున్నా, మన కళ్ళను నెమ్మదిగా తెరచి చూసిన, ఆ కాంతిని చూసేదానికి అలవాటుపడగలము. తద్వారా ఆ వజ్రాన్ని పరీక్షించి, పరిశోధించి అది ఎన్ని యుగముల పర్యంతం అది మట్టిలో ఉన్నదో దానిని మన తెలివి అనే రసాయనంతో పరీక్షించుకుని ఫలితం పొందవచ్చు. ఆ విధంగా ప్రయత్నం చేసి, ఆ వజ్రానికి విలువ కట్టలేము అని చెప్పే పరిశోధకుల సంఖ్య రోజురోజుకు పెరుగుచున్నది. ఆ వజ్రపుకాంతిని శోషించుకున్న వారిలో నేను కూడా ఒకడిని. ఆ విధంగా శోషించుకున్న జ్ఞానాన్ని అంతటా వెదజల్లుతున్న వారిలాగానే నేను కూడా నా వంతు వెదజల్లి క్రొత్త పాఠకులకు ఆ కాంతిని చూపించే ప్రయత్నంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి ఆశీస్సులు, ఆజ్ఞతో "ఆటవెలది" లో పద్య రచన చేసితిని. సైన్స్ లెక్చరర్‌గా నేను విధులు నిర్వర్తిస్తున్ననూ, మీ అందరిలాగానే మాతృ భాష అయిన తెలుగు పై మక్కువతో, ఛందస్సును మరలా అభ్యసించి 108 పద్యములను నా లోపల ఉన్న నా ఆత్మ తోడుగా రచించితిని. అయితే పద్యములను నేను వ్రాసితిని అనటంకంటే ఆత్మ వ్రాయించింది అనటం సబబు. భావం నాది భావప్రకటన ఆత్మది. గుణచక్రము మధ్యలో ఇరుక్కున్న జీవాత్మనైన నేను ఏ భావాన్ని కలిగియున్నానో దానినే భావ ప్రకటన ఆత్మ చేయించింది. కనుక పద్యములలో "ఆటవెలది" పద్య సూత్రాన్ని (ఇనగణ

త్రయంబు ఇంద్ర ద్వయంబు, హంస పంచకంబు ఆటవెలది) పాటించినప్పటికీ ఎక్కడైనా గురువు (U) లఘువు (I)ల క్రమం తప్పియుండవచ్చు. 'పొరపాట్లు ఏమీ లేవు' అనే గర్వం మాత్రము నాకు లేదు. గణ పొంతనలోగానీ, యతి, ప్రాసయతిలలో లోపాలున్నచో, వాటిని గుర్తించి చెప్పినచో మలిముద్రణలో సరిదిద్దుకొనగలను. ఆ విధంగా తప్పులుంటే జీవాత్మగా నాది తప్పు తప్ప, భావ ప్రకటన చేసి నాకు చైతన్యాన్ని ఇచ్చిన ఆత్మది దోషం కాదు అని గమనించగలరు.

పద్య భాగములో నాల్గు పాదములుండును. 1,3 పాదములలో మొదటి మూడు గణములు సూర్యగణములు (I I I) (UI) మిగతా రెండు గణములు ఇంద్ర గణములు గలవు ఇవి మొత్తము ఆరు గలవు. అదే విధముగా 2, 4 పాదములలో 5 గణములు సూర్యగణములే ఉండును. **"విశ్వగురువు"**గా ఈ భువికి ఏతెంచిన **శ్రీ.శ్రీ.శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల** వారు తెలియజేసిన 10, 108 విషయములను (జ్ఞాన) పద్య రూపములో చెప్పే ప్రయత్నమే తప్ప నా సొంత అభిప్రాయములు ఈ పద్యములలో లేవు అని పాఠకులు గమనించగలరు. ముడిసరుకు ఉంటేనే ఏ పనైనా జరిగేది. అట్లాగే శ్రీ స్వామివారు చెప్పిన 10, 108 జ్ఞాన విషయములు అనే ముడిసరుకు లేకుండా ఈ పద్యాలే లేవు. కనుక ఈ ప్రతిభ త్రైత సిద్ధాంత ఆదికర్తదే. నేనొక పనిముట్టునే, పద్యములు దాని ఫలితములు. కనుక విశ్వగురుని బోధలు పద్యరూపములో చదవండి, వినండి.

| విశ్వ | గురుని | బోధ | వినుర | జీవ |
|---|---|---|---|---|
| U I | III | UI | III | UI |

అనే మకుటంతో వ్రాసిన పద్య సముద్రములో జ్ఞాన స్నానం చేద్దాం రండి...

ఇట్లు

ఓ భక్త పరమాణువు

**ఆరవెల్లి ధన్వంతరి ఆచార్యులు**

# అంతర్ ధన శతకము

## (జ్ఞాన ధన శతకము)

ఆ. గురువులుండరు యిల గురువుండు ఒక్కడు
గురువు దెలుప గలడు గుప్తత్రోవ
భుక్తి త్రోవ దెలుప బోధకులగునయు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 1

**భావము :-** గురువు అనే పదము ఏకవచనముగానే ఉండును. ఈ భువిలో ఎందరు గురువులుగా పేర్లు పెట్టుకున్ననూ, ముక్తిత్రోవను మాత్రము గురువే తెలుపగలడు. తిండి తిప్పలు మరియు ప్రపంచములో బ్రతికేందుకు తెలిపే విద్యను చెప్పేవారు ఎవరైనా బోధకులే అగును గాని గురువు కాలేరు. కనుక ఓ జీవుడా గురువుకు బోధకునికి తేడా తెలుసుకో! విశ్వగురునిగా వచ్చి చెప్తున్న బోధను తెలుసుకో!!

ఆ. దేవుడన్న పదము దేవులాడగ బుట్టె
విశ్వస్థితిని దెలుపు విషయ మగును
మహిన దిగిన శక్తి భగవంతుడగునయు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 2

**భావము :- "దేవులాడుట"** అనే పదము నుండి 'దేవుడు' అనే పదము వచ్చింది. 'దేవుడు' అనేది నామవాచకం కాదు. విశ్వస్థితిని తెలుపు బిరుదు వంటిది. అటువంటి వాని గూర్చి చెప్పాలంటే దేవుడు భగవంతుడిగా మనిషి రూపంలో రావలసి వస్తుంది. ధర్మసంస్థాపనకు వచ్చిన వానిని 'భగవంతుడు' అనవలెను.

ఆ. అణువు అణువులంద్రు అజ్ఞానులందరు
అణువు ఎటుల వచ్చె అరయలేరు
ఆత్మ తెలియ లేక అది యెట్లు తెలియురా?
విశ్వ గురుని బోధ వినుర జీవ. 3

**భావము :-** ఈ విశ్వమంతా అణువుల సమ్మేళనమే అని అంటారు. అది వాస్తవమే అయినా, ఆ అణువులు ఎట్లు వచ్చాయో చెప్పలేరు. ఆత్మజ్ఞానం తెలియకుండా అణువులో ఉన్న శక్తి ఏదో ఎట్లు తెలుస్తుంది.

ఆ. హేతువాద మందు హేతుబద్ధత యేది?
అణువులన్ని గలప ప్రాణులెట్లు?
శవము కదల గలదె శక్తి సారము లేక
విశ్వ గురుని బోధ వినుర జీవ. 4

**భావము :-** హేతువాదమనే పేరుతో ప్రతీ దానిని ఖండించుటయే తప్ప కనీసం పరిధి దాటి ఆలోచించలేని అసమర్థత కొందరిది. అన్నీ అణువుల సమ్మేళనమే అయితే ప్రాణంలో ఉన్న అణువులు ఎన్నిగలవో చెప్పగలరా? మరి శవంలో ప్రాణమే లేదు కదా! ఆ ప్రాణంలో ఉండే శక్తి సారము లేకనే కదా! శవమంటున్నాము.

ఆ. కన్నుజూడలేదు కాంతిలేకుండగా
చెవి వినను లేదు చేవలేక
ఘనులు చెప్పగలరె ఘనముగా కొంతైన
విశ్వ గురుని బోధ వినుర జీవ. 5

**భావము :-** మానవులలో కాంతి అనే యానకం లేకపోతే కన్ను జూడలేని

పరిమితి కల్గిన కన్నులు గలిగి ఉన్నాము. కన్ను, కాంతి రెండూ ఉన్ననూ, 'చూపు' అనే ఆత్మశక్తి లేక అదియూ చేతకాదు. శబ్దము అనేది లేకపోతే చెవి వినలేని అసమర్థత. వీటన్నిటి వెనుక ఏ శక్తి నడిపిస్తున్నదో ఆ శక్తి ఎన్ని రసాయనాల సమ్మేళనమో ఘనులు చెప్పగలరా?

ఆ. మంత్ర తంత్రములకు మహిమ లేదందురు
సూక్ష్మశక్తి తెలియు శక్తి లేక
మంద మతుల కేల పరమ రహస్యమ్ము
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౬

**భావము :-** ఈ నాగరికతా ప్రపంచములో మంత్రము, తంత్రము, మహిమలు ఏవీ లేవని వాదిస్తుంటారు కొందరు. వారికి స్థూల విషయములే తప్ప సూక్ష్మమైన అభౌతిక విషయాలు తెలుసుకునే సమర్థత లేదు. అటువంటి వారికి పరమాత్మ విషయాలు అస్సలు తలకెక్కవు!

ఆ. జీవిలోన జీవం జేరినెట్లో తెలియుదు
పల్కు చుందురు బాగ తళుకు బెళుకు
తిరిగి చెప్పలేక తికమక బడుదురు
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౭

**భావము :-** జీవి అని చెప్పే దేనిలోనైనా జీవం ఎట్లు చేరుచున్నదో కొందరికి తెలియదు. జీవం అంటే సరిగ్గా నిర్వచనమే తెలియదు. కానీ అన్నీ వారివల్లె జరుగుచున్నట్లు డంబము ప్రదర్శిస్తారు. గట్టిగా అడిగితే తికమకబడి నోటికి పని చెప్తారు.

ఆ. భగవద్గీత యందు గలదు పరమ సిద్ధాంతంబు
తరువ తరువ జూడ తత్త్వ మరయు
తరచి తరచి జూడ పరమ సోపానంబు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 8

**భావము :-** విశ్వ గ్రంథమైన భగవద్గీతలో పరమ సిద్ధాంతమైన **త్రైత సిద్ధాంతం** గలదు. అది వాస్తవంగా ఉందా అని వెతికితే, తప్పక మీకు లభ్యమవుతుంది. అప్పుడు తత్త్వమంటే ఏమిటో, ముక్తి వెళ్ళే త్రోవ ఎట్లు ఉన్నదో తెలుస్తుంది.

ఆ. త్రయిత రూప ముండు త్రయితంబు యెల్లను
త్రయిత మందు జగము తరియు జూడ
త్రయిత మరయ నీకు పరిపూర్ణ యోగంబు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 9

**భావము :-** బాగుగా పరికించి చూచినట్లైన మూడు ఆత్మల సిద్ధాంతముగా చెప్తున్నది, అంతటా ఉన్నట్లు తెలుస్తుంది. ఆ విధంగా తెలిసిన పిదప పరిపూర్ణమైన జ్ఞానము లభ్యమై దేవునితో కలయిక సులభమవుతుంది.

ఆ. భాష విడిచి పెట్టి భావమంబు జూడయా
పిప్పి విడిచి పెట్టి పిదప త్రాగు
భాషకంటె నీకు భావంబు అరయురా
విశ్వ గురుని బోధ వినుర జీవ. 10

**భావము :-** భావము బయటపడుటకు భాష ముఖ్యమే గానీ, భావమును గ్రహించే సమయంలో భాషా పరిధుల్లో ఉండరాదు. చెరుకును తిని దాని పిప్పిని విడిచిపెట్టినట్లు, భావమును గ్రహించి భాషను విడిచి పెట్టువాడే నిజమైన జ్ఞాని.

ఆ. బాహ్యపూజ కన్న భావ యోగము మేలు
మతము కన్న పథము మనకు మేలు
పథము లోన గలదు పరమ సోపానము
విశ్వ గురుని బోధ వినుర జీవ. 11

**భావము :-** బాహ్యపూజలు ఎన్ని చేసినా భావము తెలియకపోతే ఆ పూజలన్నీ వృథా అగును. అటువంటి పూజలు భావశుద్ధి లేక చేసేకంటే పరమాత్మతో కలయికయే మేలు. మతాల కుచ్ఛితములో ఉండేకంటే దేవుని మార్గము తెలుసుకుని ఆ సోపానాలు ఎక్కుటకు చేసే ప్రయత్నమే మిన్న.

ఆ. సకల జీవుల తండ్రి సాక్షి పరమ ఆత్మ
తల్లి మాయ యగును తథ్యముగను
మాయ విడిచి నీవు మాయ అధిపతి జేరు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 12

**భావము :-** ఈ విశ్వంలో ఉన్న అన్ని జీవులకు తండ్రి పరమాత్మ, తల్లి మాయ, కానీ నీవు మాయను విడిచిపెట్టి అంటే గుణములనుండి బయటపడి, మాయకు అధిపతి అయిన దేవుని దగ్గరకే వెళ్ళు.

ఆ. దేహ గూటిలోన దేహి అమరెనట
ఆత్మ జేయు పనులు అతికి నట్లు
పరమ ఆత్మగలడు పరిధి లేకుండగ
విశ్వ గురుని బోధ వినుర జీవ. 13

**భావము :-** శరీరం అనే గూటిలో జీవుడు అమరియుండగా, ఆ ప్రక్కనే ఉన్న ఆత్మ చైతన్యంగా ఉండి, జీవుని కర్మానుసారంగా అన్ని పనులు చక్కగా తేడా లేకుండా ఎంత చేసి అనుభవింప చేయాలో అంతే జీవాత్మ (జీవుడు) చేత అనుభవింపజేయుచున్నది. వీరిద్దరికీ సాక్షిగా మాత్రమే ఉన్నవాడు విశ్వవ్యాపి అయిన పరమాత్మ.

ఆ. ధనము కొల్లగొట్టి ధరణి మేడలుగట్టి
విర్ర వీగు నరుడు వెధవ యగును
వెదుకు ముక్తి పథము విసుగు లోసుగు లేక
విశ్వ గురుని బోధ వినుర జీవ. 14

**భావము :-** అక్రమంగా ధనమును సంపాదించి పెద్ద మేడలు గట్టుకుని అంతా శాశ్వతమే అని భావించే వాడు వెట్టి వెధవగానే పరిగణించవచ్చు. అటువంటి వాడిగా ఉన్నవాడు ఎవడైనా మోక్షమార్గాన్ని ఓపికతో విసుగు లేకుండా ప్రయత్నించాలి. జ్ఞానాన్ని ఆశ్రయించాలి.

ఆ. పరిధి లేనె లేదు పరమ ధామమునందు
మతము పరిధి నీవు బయట విడువు
పరిధిలేల నీకు పరమ పథము యందు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 15

**భావము :-** పరమధామము అనగానే అది ఇంకెక్కడో ఉంటుంది అని అనుకోకూడదు. విశ్వవ్యాప్తమై అణువణువునా పరమధామము కలదు. దాని పరిధిని ఏ మేధావి కొలవలేడు. 'మతము' అనే పరిధి దాటిపోతే ఆ పరంధామము విషయం అవగతమవుతుంది.

ఆ. ఎన్ని జన్మలెత్తి ఏమి లాభమ్మురా
పరమ ఆత్మ దరిని పాకపోతే
పాకి పోవవలెను ఫలము పొందగ నీవు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 16

**భావము :-** ఎన్ని జన్మలెత్తినా ఏమి లాభము! పరమాత్మను చేరే మార్గాన్ని ప్రయత్నమే చేయకపోతే ఏమి లాభము! పాకి అయినా అంటే కష్టమైనా సరే మోక్షము అనే ఫలితము పొందేందుకు ప్రయత్నం చేయవలెను.

ఆ. కాయమురిగె వరకు కామోపభోగమ్ము
కాయమురిగె పిదప కలదు జన్మ
భోగ భోగ మనిన బోసి పోదువు గాక
విశ్వ గురుని బోధ వినుర జీవ. 17

**భావము :-** కాయము అనగా శరీరం పోయేంతవరకు కోరికల వలలో ఉంటారు. సరే కాయము పోయిన తరువాత వెంటనే జన్మ వస్తుంది. మధ్యలో నీవు భోగాలలో పడి బోసిపోయి పాలిపోవుచున్నావు కనుక ఇప్పటికైనా భోగాలు విడిచిపెట్టి యోగివి అగుము.

ఆ. ఇచ్ఛ కలిగియున్న ఇచ్ఛ లేక అయిన
జరుగు పనులు యిలన జాగు లేక
కర్మ వలన జరుగు కార్యలంపటములు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 18

**భావము :–** మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా జరిగే పనులు జరుగుచూనే ఉంటాయి. ఈ పనులు జరగటం అనేది మనం గతజన్మలలో సంపాదించుకున్న కర్మ (పాపం, పుణ్యం) వలననే జరుగును.

ఆ. ముక్తి విద్యయనుచు ముచ్చటించు జనులు
యేర్చి గూర్చి దాని యెరగ వలయు
మోసబోకు నీవు మూర్ఖ గురువులందు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 19

**భావము :–** ముక్తి గురించి అందరూ వివిధ రకములుగా ముచ్చటిస్తారు. కానీ ఏది సరైన త్రోవ అని తెలియక, ఎవరిని బడితే వారిని గురువులుగా గుర్తించి, ప్రక్క త్రోవలలో పోతూ మూర్ఖులయిపోతున్నారు.

ఆ. వెర్రి కూతలేల విభుని గమ్యము జేర
గురువు యిలకు వచ్చె గుర్తుపట్టు
గుర్తు యెరుగ లేక గుడ్డి బ్రతుకు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 20

**భావము :–** విశ్వమునకు విభుడైన పరమాత్మ గమ్యం చేరడానికి ఎందుకు వెర్రి మాటలు (అన్నీ మీకు తెలిసినట్లు) మాట్లాడుచున్నారు. ఇప్పుడు

భూమిమీద గురువు వచ్చి ఉన్నాడు. ఆయన చెప్పే జ్ఞానము విని దమ్ముంటే ఆయనను గుర్తుపట్టండి. ఆ విధంగా గురువును గుర్తుపట్టలేని వారి బ్రతుకు గ్రుడ్డి బ్రతుకే!

ఆ. మనసుయున్న వాడు మనిషి తానుయగును
ప్రముఖమయిన వారు ప్రజలు యగును
జన్మలున్న గాని జనుడు జ్ఞాని అవడు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 21

**భావము :–** మనుసు ఉన్నది కనుకనే మనల్ని మనుషులన్నారు. అయితే మనుషులలో దేవుని జ్ఞానము మీద గురి ఉన్నవారిని ప్రముఖముగా జన్మించినవారు అనే అర్థములో సంక్షిప్తముగా 'ప్రజ' లన్నారు. జనులు అనగా 'జన్మలెత్తినా ఎత్తనట్లే' అనే అర్థములో 'జన' అని అన్నారు. కనుక నీవు ఏమి కాగలను అని అనుకుంటావో నీ ఇష్టం!

ఆ. పుణ్యమొసగు నీకు పుడమి స్వర్గసుఖము
పాపమొసగు నీకు బహూ కష్టఫలితం
గురువు ఒసగు నీకు గుహ్య మోక్ష పరిధి
విశ్వ గురుని బోధ వినుర జీవ. 22

**భావము :–** పుణ్యం వలన ఈ భూమిమీదనే స్వర్గసుఖాలు అనుభవిస్తారు. పాపం వలన ఈ భూమిపైనే చాలా కష్టములు అనుభవించాలి. వీటిని దాటి జన్మరాహిత్యం కావాలంటే గురువు చెప్పిన జ్ఞానాన్ని విని ఆచరించి దేవుని పరిధిలోకి చేరవచ్చును.

ఆ. పదవు లెన్ని యున్న పరమ పదవి యన్న
నరులు తెలియ లేక పరుగు బెట్టె
పరుగు పరుగు బెట్టి పాలిపోయె జనులు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 23

**భావము :-** పదవులు ఈ విశ్వములో ఎన్నియున్నాయో వాటిని ఏ విధంగానైనా అందుకుని సుఖములు పొందాలని, అధికారం పొందాలని పరుగులు బెట్టి పాలిపోవుచున్నారు. ఎందుకంటే వారికి ఎవ్వరికీ దేవుని మార్గమును చేరుట అనే పదవిని పొందటం ఎట్లు అనే తెలిసేలోగా పాలిపోయి, అలసి పోవుచున్నారు.

ఆ. కాలమనగనేమి ఘనుడు దైవమగును
విశ్వమంత కాల వేగమూరి
కాయమున్న మునుపె కాలమెరగవలె
విశ్వ గురుని బోధ వినుర జీవ. 24

**భావము :-** కాలమే దేవుడని మనందరికీ తెలుసు. ఎందుకంటే భగవద్గీతలో శ్రీకృష్ణుడు 'కాలోస్మి' అనగా **'కాలమును నేనే'** అన్నాడు. కనుక కాయము పోకమునుపే మనము విశ్వమంతా నిండి ఉన్న కాలస్వరూపున్ని కనుగొనవలెను.

ఆ. పాదరసము యనుచు ప్రముఖు లేల పలికె
మాయ పోలియుండె పాదరసము
గురువు పాదమెంత తరుగు మాయ పనులు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 25

**భావము :-** 'పాదరసము' అనే పేరు ఎట్లు వచ్చింది! అని ఆలోచిస్తే దానిని మాయతో అంటే మన తలలో ఉన్న గుణములతో పోల్చి చెప్పారు. నీవు గుణాతీతుడవు కావాలంటే మాయ కలిగిన తలను గురువు పాదములందు పెడితే, జ్ఞానాగ్ని వేడికి మాయ బయటపడుతుంది. అది ఎలాగంటే బంగారాన్ని కరుచుకొన్న పాదరసము అగ్నిచేత వేడిచేస్తే బంగారాన్ని విడిచిపెట్టి పాదరసం బయటపడినట్లు!

ఆ. మేఘ బలము దెలియ మేధావులేరయా?
మేఘ బలిమి దెలియ మేధలేదు
మేఘ పనులు దెలుప మేధావి గురువొచ్చె
విశ్వ గురుని బోధ వినుర జీవ. 26

**భావము :-** ఈ రోజు మేఘముల పనితీరు ఇంకా తెలియదని మేధావులందరూ అంగీకరిస్తున్నారు. మేఘమథనం వీలుకాలేదు. మేఘములు కూడా భూతములు అనగా జీవులే అని వాస్తవము చెప్పే గురువు గారు వచ్చారు. ఆయన పూర్తిగా మేఘముల గూర్చి వివరించెను.

ఆ. వెదకు కుక్క చెప్పు వినువీధిలోనైన
గుడ్డి జనులు వెదకు గురుని దోషం
అంటు గలవె చెదలు అగ్ని చెంత
విశ్వ గురుని బోధ వినుర జీవ. 27

**భావము :-** కుక్కను ఆకాశంలోకి తీసుకువెళ్తే దాని గుణానుసారం అక్కడ కూడా చెప్పులు వెతుకుతూ ఉంటుంది దానిని కొరకటానికి. అట్లాగే అజ్ఞానులు గురువు యొక్క దోషాన్ని వెదుకుతుంటారు. అగ్నికి ఎట్లు చెదలు పట్టలేవో అట్లాగే గురువుకు హాని చేద్దామనుకున్న వారు ఏమీ చేయలేరు. ఎందుకనగా! ఆయనవద్ద జ్ఞానాగ్ని గలదు.

ఆ. పందికేల యిలన పాయసాన్నంబులు
మూర్ఖ జనులకేల ముక్తి గుట్టు
గార్ధబంబు కేల గంధ పరిమళము
విశ్వ గురుని బోధ వినుర జీవ. 28

**భావము :-** పాయసాన్నములు పందికి రుచించవు. గాడిదకు గంధపు వాసనతో అవసరము లేదు. అట్లాగే మూర్ఖులకు మోక్షమును చేరేందుకు చెప్పే జ్ఞాన రహస్యములు తలకెక్కవు.

ఆ. త్రాణ గలది యిలన త్రయిత సిద్ధాంతంబు
చంద్రకాంతివోలె చేరు దిశల
ధరణి వెలుగు జిలుగు దివ్య తరంగాలు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 29

**భావము :-** త్రాణ అంటే "బలము గలది" అని అర్థము. బలము కలిగి వాదించుటకు శక్యము కాని సిద్ధాంతము త్రైత సిద్ధాంతమే. ఎందుకంటే ఈ సిద్ధాంతము సృష్టిలో మొదటిది. ఇప్పుడు మరలా శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానందుల వారు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు అది వెన్నెలవలె అంతటా ఆవరిస్తున్నది. దాని వెలుగు జిలుగు ఈ భూమి అంతా వ్యాపించగలదు.

ఆ. అఖిల పర్యముండు అఖిలాత్ముడతను
చూడ గోర నీవు జూడలేవు
చూడ గలవు దాని సూక్ష్మదృష్టి యెరిగి
విశ్వ గురుని బోధ వినుర జీవ. 30

**భావము :-** సమస్త ప్రపంచమంతయూ ఆవరించియున్న పరమాత్మను మనం మన మాంసకళ్ళతో స్థూలంగా చూడలేము. దానికి సూక్ష్మదృష్ఠి కావాలి దానిని జ్ఞానము ద్వారా పొందవచ్చు. ఆ జ్ఞానము గురువు వద్ద కలదు. కనుక ఆయన విశ్వానికే గురువు ఆయన బోధలు జీవునిగా వినవలెను.

ఆ. అంధకారమందు అమరె జీవపరిధి
దాని వెలుగు నింప దారి యేది?
జ్ఞాన దివ్వె వలనె జ్ఞాతమగును గాక
విశ్వ గురుని బోధ వినుర జీవ. 31

**భావము :-** అంధకారం అనే అజ్ఞానంలో ఇరుక్కున్న జీవులమైన మనకు వెలుగు ఎక్కడనుండి వస్తుంది? అంటే జ్ఞానము ఎట్లు తెలుస్తుంది. జ్ఞానము అనే దివ్వె వలననే జ్ఞాతము అనగా జ్ఞానము తెలుస్తుంది. తద్వారా అంధకార పరిధినుండి బయటపడగలము.

ఆ. గుణము గుణములనగ గుణియించబడును
మూడు గుణములు పైన మూట గలదు
జీవుడందు యుండి జనియె మరల యిల
విశ్వ గురుని బోధ వినుర జీవ. 32

**భావము :-** గుణించబడేవే గుణములు అగును. సత్త్వ, రజో, తమో గుణములు మరలా ఎన్నో చీలికలు కలిగి, ఒక్కొక్కరిలో ఒక్కొక్క విధంగా పని చేయుచున్నవి. గుణచక్రములోనే జీవాత్మలమైన మనము ఉన్నాము. ఈ చక్రమంతా తలలోనే ఇమిడివుంది. దానిపైన సంపాదించుకున్న

కర్మమూట వుంది. దానిని మరలా దించేందుకు గాను, మరలా ఈ భూమి మీద జన్మించాల్సి వస్తున్నది.

ఆ. పనులయందు యెవరు పతులు కారు
యెంచి జేయు ననగ యెట్లు జరిగె
పాపపుణ్య ఫలిత పంకమందె గలదు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 33

**భావము :-** పనులు చేయటం అనే విధానంలో ఎవరికీ అధికారం లేదు. ఎంచుకుని ఈ పని చేయను అని అధికారంతో పలికిన పిదప ఆ పనినే ఎట్లు చేయవలసి వచ్చింది? ఆ పనులు చేసిన పిదప ఆ పనులలో వచ్చే కర్మలయిన పాపం లేదా పుణ్యం మాత్రము నీవు వద్దన్నా నీ కర్మచక్రములో చేరిపోతుంటుంది. కనుక ఒక విధంగా కర్మలు మాత్రము నీవు సంపాదించుకోగలవు గానీ పనులు మాత్రము చేయక ఉండలేవు. **గమనిక :-** దీని గూర్చి పూర్తి వివరము **"త్రైత సిద్ధాంత భగవద్గీత"**లో గలదు. పాఠకులు దానిని చదువగలరు.

ఆ. విశ్వచిత్ర రచన విభుడు జేసెను రూఢి
ఘనులు చదువగలరె ఘనపు వ్రాత
జ్ఞాన శ్రద్ధయున్న జ్ఞేయమగును యంత
విశ్వ గురుని బోధ వినుర జీవ. 34

**భావము :-** ఈ విశ్వమును సృష్ఠించిన విధానము ఘనులు అని పేరు పొందిన వారు ఎవరూ చెప్పలేరు కానీ తర్కించి తెలుసుకుంటే అది ఎవరు చేస్తున్నారో తెలియును.

ఆ. అంత్య సమయమందు అతడేమి తలుతునో
వాడు అదియె యగును విశ్వమందు
జన్మలేక యుండు జగదీషు దలయగ
విశ్వ గురుని బోధ వినుర జీవ. 35

**భావము :-** మరణ సమయములో అతడు లేదా ఆమె ఏమి తలుచు కుంటారో వారు మరుజన్మలో అదే అగుదురు. జన్మరాహిత్యం కావాలంటే జగదీషుడు అయిన దేవుని తలవవలెను. అది జరగాలంటే యెల్లప్పుడు ఆయన జ్ఞానాన్ని విని ఆచరిస్తూ ఉండాలి.

ఆ. నరుడు పొందు, కర్మ నైచ్య అహము వల్ల
సూదియందు గ్రుచ్చు సూత్రమట్లు
సూది లేక సూత్రమెట్లు కుట్ల తగును
విశ్వ గురుని బోధ వినుర జీవ. 36

**భావము :-** నీచమైన 'నాది' అనే అహంవల్ల నరుడు కర్మలు పొందుచున్నాడు. ఈ కర్మలను (పాప, పుణ్యములను) సూదిలో దారాన్ని గ్రుచ్చునట్లు కూర్చుకుంటున్నాము. అహం అనే సూది లేకపోతే, ఇక కర్మలు అనే దారము ఉండదు. అప్పుడు అది కర్మయోగమవుతుంది అని విశ్వ గురుడు బోధిస్తున్నాడు.

ఆ. పోల్ప తగము గురుని పోలికలెంచంగ
గురుని పోల్ప తరము గోప్యమగును
గురుని తెలియవలెను గోరి ముక్తిని నీవు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 37

**భావము :-** గురువు ఈ విధముగా పోలికలతో ఉంటాడు అని పోల్చలేము. ఎందుకంటే గురువుగా వచ్చినవాడు దేవుడే మనిషిగా వచ్చిన రూపం. దానిని నీవు బాహ్య పోలికలతో పోల్చలేవు. కానీ ముక్తి పొందాలి అనే ప్రగాఢ విశ్వాసం ఉంటే భీష్ముల వారు శ్రీకృష్ణున్ని భగవంతునిగా గురువుగా పోల్చినట్లు పోల్చతగును. కానీ ఎంతో ప్రయత్నం చేస్తే ఇప్పుడు భూమిమీద ఉన్న గురువును పోల్చవచ్చు.

ఆ. గురువు లేని విద్య గ్రుడ్డి విద్యయగును
వేరు లేని చెట్టు వృద్ధిగాదు
ఆత్మ లేక దేహం అది యెట్లు నిలుచు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 38

**భావము :-** ఏ విద్యలో గురువున్నా లేకపోయినా ఫరవాలేదు గానీ బ్రహ్మ విద్యయందు మాత్రము గురువు లేకపోతే కుదరదు. వేరులేని చెట్టు ఎట్లు నిలువలేదో, ఆత్మలేక దేహం ఉండలేదు. అట్లాగే వాస్తవమైన గురువును నీవు పొందకపోతే ముక్తి గూర్చి నీకు తెలియదు.

ఆ. తపము జేయు జీవి తానుఅవడు యోగి
అధికుడగును యోగి తపసికంటె
యోగి వయిన పిదప యోగీశ్వరుని జేరు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 39

**భావము :-** తపస్వి వేరు, యోగి వేరు అని తెలియవలెను. అందుకే భగవద్గీతలో **"తపస్విభ్యోధికో యోగి"** అని కృష్ణుడు చెప్పాడు. యోగివి అయితేనే నీవు యోగీశ్వరుని వద్దకు జేరగలవు. గాన తపస్సుకంటే యోగమును అవలంభించుము.

ఆ. విత్తుయందు గలదు విసరణముగ చెట్టు
విత్తు లేదు ముందు వృక్షమందు
జగతియంత బుట్టె జగదీషునందున
విశ్వ గురుని బోధ వినుర జీవ. 40

**భావము :-** విత్తనములో చెట్టు విసరణముగా అనగా వ్యాపించి ఉంది. చెట్టు కొంత దశకు వచ్చిన తరువాతే వాటికి కాయలు కాసి, పండ్లు అయి విత్తనం రావచ్చు గానీ విత్తనమునందు మాత్రము చెట్టు నిగూఢంగా ముందే ఉంది. ఎందుకంటే భగవద్గీతలో **"అహం బీజ ప్రదః పితా"** అని శ్రీకృష్ణుడు అన్నాడు. దీనినే మేధావులు "పాన్‌స్పర్మియా" అన్నారు.

ఆ. మెదడు జేయునంట మేధస్సు పనులంట
మెదడు లేని జీవి మేధ జేసె
మెదడు లేక యున్న మెదలు జీవి పనులు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 41

**భావము :-** అన్ని పనులు మెదడు వలననే జరుగుచున్నాయంటారు. అది కొంత వాస్తవమే అయినా మెదడే లేని జీవులు అమీబా, యూగ్లీనా బ్యాక్టీరియాలాంటి జీవులు ఎట్లు వాటి జీవనశైలిని జరుపుచున్నవి అని ఆలోచించవలెను. మెదడుకంటే మెదడులో ఉన్న అణురహితమైన ఆత్మశక్తే మెదడు ఉన్నా, లేకపోయినా జీవుల్ని కదిలిస్తున్నదని గురువు తెలియజేస్తున్నాడు. వినండి జీవులారా!

ఆ. క్రియలు చేయవలెను కర్తవ్యయంబుగా
అపుడు యగును జీవి ఆత్మయోగి
కర్త నీవుయన్న కర్మ తగులుగాక
విశ్వ గురుని బోధ వినర జీవ. 42

**భావము :-** ఏ పని అయినా కర్త (నేను) ను వ్యయం చేయవలెను. వ్యయం అంటే తీసివేయుట అని అర్థము. 'కర్తవ్యయము' అంటే నేను చేస్తున్నాను అనే అహాన్ని విడిచిపెట్టుట అని అర్థము. కర్తవ్యయము అను పదము తరువాత కర్తవ్యంగా మారినదని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులే చెప్పారు. కనుక కర్తవుగాకపోతే కర్మ లేదు.

ఆ. మూర్ఖజనుల కేల మూలమెరుగు బోధ
మూర్ఖజనులు పొందె మూర్ఖగతులు
మంద మతులు వారు మరల మహినబుట్టు
విశ్వ గురుని బోధ వినర జీవ. 43

**భావము :-** మూలము అనగా మోక్షము అని అర్థము. మూర్ఖజనులకు మోక్షం గూర్చి చెప్పినా వారు వినరు. వారంతా అధమ జన్మలకే పోవుదురు. వారంతా మంద మతులే అగుదురు అని దీని భావము.

ఆ. కర్మ వలన పనులు కవకవ జరగంగ
తాను జేస్తి ననుచు తలచె జీవి
మరల జనులు జనియె మరల పత్రము నిండ
విశ్వ గురుని బోధ వినర జీవ. 44

**భావము :-** పాప, పుణ్యములనే కర్మవల్ల జీవుడు పనులు (కవకవ) చక్కగా వికటాట్టహాసముగా జరుగుచుండగా, నేను ఆ పనులు చేస్తున్నాను అని అహాన్ని పొంది అతనే చేయుచున్నాను అనుకునేందుకు అవకాశము వచ్చినట్లయింది. దానివలన కర్మపత్రము నిండిపోగా మరలా జన్మలు పొందటం జరుగుచున్నది. పునరపి జననం పునరపి మరణం.

ఆ. చెట్లు ఊర్ధ్వ జీవి పైనకు పెరుగును
పశువు మధ్య జీవి ప్రక్క పెరుగు
మనిషి అధమ జీవి మగ్గి పెరుగునురా
విశ్వ గురుని బోధ వినుర జీవ. 45

**భావము :-** చెట్లు పైకి పెరుగుతాయి అవి ఉత్తమ జీవులు గనుక. పశువులు మధ్యమ జీవులు కనుక అవి అడ్డముగా పెరుగును. మనిషి అధమ జీవి కనుక క్రిందికి (తలనుండి కాళ్ళవైపుకు) పెరుగును. కనుక మనిషికి కష్ట సుఖములు అనుభవములు చాలా ఎక్కువగా ఉంటాయి అని విశ్వగురుడు **శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల** వారు తెలియజేయుచున్నారు జీవుడా! వినుము.

ఆ. ఆదరించు నీవు అవని దేవతలను
ఆరాధించు నీవు అంత్య విభుని
సకల దేవతలకు సాక్షి విశ్వవిభుడే
విశ్వ గురుని బోధ వినుర జీవ. 46

**భావము :-** సర్వదేవతలను గౌరవించు కానీ దేవతలనే సృష్టించిన దేవ దేవున్ని ఆరాధించు. తద్వారా దేవతలు ఆనందింతురు. సర్వదేవతలకు తండ్రి సాక్షిగా విశ్వవిభుడైన పరమాత్మయే అగును.

ఆ. సృష్టికర్త లేక సృష్టి ఎట్లు జరిగె?
తల్లిదండ్రి లేక తనయుడెట్లు?
మట్టి నీరు లేక మానులెట్లుండురా?
విశ్వ గురుని బోధ వినుర జీవ. 47

**భావము :-** సృష్టికర్త అయిన దేవుడు లేకపోతే సృష్టి ఎట్లు జరుగగలదు. తల్లిదండ్రి లేక తనయ లేదా తనయుడు ఎట్లు గలుగుతారు? మట్టి, నీరు లేకుండా చెట్లు, మానులు పెరుగగలవా! అని దీని భావము.

ఆ. భూతములకు బీజం భూపతి తానగు
ఇరుసువలె ఉండె ఎరుక పడక
విస్తరింప గలమె విశ్వేశ్వరుని పరిధి
విశ్వ గురుని బోధ వినుర జీవ. 48

**భావము :-** భూతములు అనగా సకల జీవులు అని అర్థము. సకల జీవులకు తండ్రి, భర్త పరమాత్మయేయగును. సకలము వ్యాపించి యున్న విశ్వేశ్వరుని యొక్క అవధి మనము కొలవలేము కనుక విస్తరించ సమర్థులమూ కాదు అని దీని భావము.

ఆ. యజ్ఞ దాన వేద తపము పుణ్యమరయ
పుణ్య మిచ్చు గలదు పుణ్య జన్మ
జ్ఞాన మెరిగి పొందు జన్మరాహిత్యమ్ము
విశ్వ గురుని బోధ వినుర జీవ. 49

**భావము :-** యజ్ఞ, దాన, వేద, తపముల వలన పుణ్యము వస్తుంది.

దానివలన మంచి సుఖమైన జన్మలు రాగలవు. దానినే స్వర్గమంటారు. కానీ జ్ఞానం (దేవుని జ్ఞానము) తెలుసుకుంటే అన్ని కర్మలు (పాపము, పుణ్యలు) రెండూ పోయి జన్మరాహిత్యమై పరమాత్మలో లీనమగుదుము. అందుకే భగవద్గీతలో శ్రీకృష్ణుడు **"జ్ఞానాగ్ని సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా"** అని అన్నాడని గమనించగలరు.

ఆ. అంత ఉంది యంద్రు ఆయస్కాంత శక్తి
ఎందుకున్న దనిన ఎరుగలేరు
శక్తి యెట్లు పుట్టె యుక్తి చెప్పగలరె
విశ్వ గురుని బోధ వినుర జీవ. 50

**భావము :-** ఈ భూమండలమంతా ఆయస్కాంత శక్తి నిండియున్నదని అందరూ అందురు కానీ అది ఎందుకుండాలంటే మాత్రము చెప్పలేరు. మరి ఏదో శక్తి ఉంది అని కొందరు అంగీకరించినా ప్రపంచాన్ని నడిపిస్తున్న శక్తి ఎందుకుండాలో మాత్రము తెలియలేరు.

ఆ. ధనము కంటే గొప్ప ధర్మ విధానము
కర్మకంటే గొప్ప మర్మ ధనము
జ్ఞానధనమె వచ్చు మన చావు వెనుక
విశ్వ గురుని బోధ వినుర జీవ. 51

**భావము :-** ప్రపంచ ధనముకంటే జ్ఞానధనమే గొప్పది. జ్ఞానము వలన దేవుని చేరే ధర్మమార్గం తెలుస్తుంది. తద్వారా మనము మరణిస్తే మన వెంట ప్రపంచ ధనము రాదుగానీ జ్ఞానధనం మాత్రము వస్తుంది. కనుక జ్ఞాన ధన సంపాదనయందు కూడా దృష్టి మరల్చుము.

ఆ. ఆత్మ దేహమంత అణిగి మణిగియుండె
ఆత్మశక్తి వలనె అన్ని జరుగు
ఆత్మలేని దేహం ఆశ్రయించరెవరు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 52

**భావము :-** అణిగి ఉన్న దానినే ఆత్మయందురని శ్రీ స్వామివారు చెప్పారు. శరీరాలలో జీవాత్మగా అణిగియుండగా, మనకు శక్తినిచ్చి మన శరీరాల ద్వారా పనులు చేయించేది ఆత్మయే. ఆత్మ దేహం నుండి వెళ్ళగానే జీవాత్మ అయిన మనము కూడా వెళ్ళిపోతాము. అప్పుడు మన దేహాలను ఎవరూ ఆశ్రయించరు కనుక ఆత్మజ్ఞానాన్ని తెలుసుకో!

ఆ. హారమందు దాగి దారమున్నట్లు
దేహమందు ఆత్మ దాగియుండె
తెలియగలదు నీకు తర్కింప తర్కింప
విశ్వ గురుని బోధ వినుర జీవ. 53

**భావము :-** పూలదండలో దారము దాగియున్నట్లుగా మన దేహంలో ఆత్మదాగి ఉన్నది. ఆ విషయం అంతవేగంగా అర్థము కాదు. దానిని నీవు తర్కించుకుంటే గానీ ఆ విషయం తెలియదు.

ఆ. మంత్ర దివ్య మహిమ మాంత్రికునికి గల్గ
గురువు యెరుగు మోక్ష గుహ్య గరిమ
విప్పలేరు నరులు విశ్వశక్తి పరిధి
విశ్వ గురుని బోధ వినుర జీవ. 54

**భావము :–** మంత్రము యొక్క విలువ, దాని మహిమ మంత్రములు పఠించే వానికి తెలుస్తుంది. దానికంటే గొప్పదైన మోక్షము యొక్క జ్ఞాన విలువ గురువుకే తెలుస్తుంది. ఈ విశ్వమంతా ఆవరించిన శక్తిని నరులు వివరింపలేరు.

ఆ. అంతు లేదుగాన ఆకాశమందురు
అంతు లేనివాడు అంతగలడు
సృష్టికర్త లేక సృష్టి యెట్లాయురా?
విశ్వ గురుని బోధ వినుర జీవ. 55

**భావము :–** ఆకాశము అంతు లేనిదిగా ఉంది. అదే విధంగా అంతులేని వాడైన దేవుడు అంతటా ఆకాశమువలె యున్నాడు. అటువంటి దేవుడే సృష్టికర్తగా గలడు. సృష్టికర్త లేకుండా సృష్టి ఎట్లు జరుగుతుందో చెప్పగలరా ఎవరైనా!

ఆ. పరమ ఆత్మనుండి ప్రకృతి జనియించె
మాయ యందు బుధులు మహిమ తెలియ
పగకాదు మాయ పరమాత్మ శక్తికి
విశ్వ గురుని బోధ వినుర జీవ. 56

**భావము :–** పరమాత్మ నుండే ఈ ప్రకృతి పుట్టింది. దానినే పండితులు మాయ అందురు. మాయ అనగా దేవునికి శత్రువు అని అనుకోకూడదు. దేవునికి వ్యతిరేఖంగా పని చేయమని దేవుడే జెప్తే ఆ విధంగానే చేస్తున్న తొలి పూజారి మాయ.

ఆ. భోగి మంటలనగా భోగంబు గాల్చంగ
యోగి యగుట కొరకు భోగి యుండె
జ్ఞాని అయిన పిదప జ్ఞాపిక సంక్రాంతి
విశ్వ గురుని బోధ వినుర జీవ. 57

భావము :- భోగి పండుగ రోజున భోగిమంటలు వేస్తారు. కానీ ఎందుకో తెలియదు. భోగములను కాల్చి నేను యోగినవుతాను అనేందుకు సూచికగా, కట్టెలను భోగములుగా పోల్చి మంటలు వేసి కాల్చి, మరునాడు 'సం' అనగా మంచి, 'క్రాంతి' అనగా పోరాటం చేస్తాను అనేందుకు జేసేవే భోగి, సంక్రాంతి పండుగలు అని గుర్తించండి.

ఆ. మాయ నిన్ను జార్చు మహిన గతులయందు
రంధ్ర మందు యున్న రాయి పగిది
మాయ నిన్ను విడును మాయాధిపతివల్ల
విశ్వ గురుని బోధ వినుర జీవ. 58

**భావము :-** మాయ నిన్ను ఈ భూమిమీద అథోగతులకు చేరుస్తుంది. రంధ్రంలో ఉన్న రాయివలె నిన్ను ఉంచగలదు. అయితే మాయను దాటాలంటే దానిని సృష్టించిన మాయ అధిపతి అయిన దేవున్ని ఆశ్రయించవలసిందే!

ఆ. గురువుఅగును మూలము గుహ్యాకాలమునకు
గుణరహితుడగును గుణములందు
రూపులేని గురువు రూఢిగా వచ్చేను
విశ్వ గురుని బోధ వినుర జీవ. 59

**భావము :-** కాలము అనగా దేవుడని అర్థము. అటువంటి వాడు మనిషిగా వస్తే గురువు అగును. రూపంలేని దేవుడు రూపం ఉన్న గురువుగా (భగవంతునిగా) వస్తాడు, ధర్మములను ఉద్ధరిస్తాడు.

ఆ. మనస్సు బుద్ధి అహము మనుజునందు గలవు
సూక్ష్మదృష్టియందు జూడ తగును
నెమకి జూడ లేము నెలవుల పుట్టలు
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౬౦

**భావము :-** మనస్సు, బుద్ధి, అహము మొదలగునవి మనిషి శరీరములో ఉంటాయి. సూక్ష్మదృష్టియుంటేనే మనము వాటిని చూడగలము. వెదకి పట్టుకుంటాము అంటే అవి పుట్టలవలె ఉన్నా కనిపించవు ఎందుకంటే అవి కళ్ళు, చెవులులాంటి సూక్ష్మ అవయవములు కావు.

ఆ. ధనము హక్కు ఇచ్చు మనను గనిన తండ్రి
జ్ఞాన ధనము ఇచ్చు నాత్మ గురువు
మరణమందు వచ్చు పరమ జ్ఞాన ధనము
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౬౧

**భావము :-** ప్రపంచ ధనాన్ని మనకు తండ్రి హక్కుగా ఇవ్వవచ్చు. గురువు జ్ఞాన ధనమును మనకు ఇచ్చును. కానీ మరణ సమయములో మనకు ప్రపంచ ధనము వెంటరాదుగానీ జ్ఞాన ధనమే వస్తుంది.

ఆ. చేటు లేని మందు చేతబట్టె గురువు
జ్ఞానమంత్రు బుధులు జ్ఞప్తి గలిగి

గుణ విరహితుడయ్యు గుణియగు గురువట
విశ్వ గురుని బోధ వినుర జీవ. 62

**భావము :–** జ్ఞానమనే ఔషధాన్ని పట్టుకుని గురువు ఉన్నాడు. దానివలన నీకు చేటు లేదు. అతను అనగా గుణములలో ఉన్నట్లు కనిపించినా అతను వాస్తవంగా గుణరహితుడే అగును.

ఆ. పరమ గుహ్యమైన పరమాత్మ దెలియగ
సర్వమయుడు తెచ్చె సర్వశక్తి
గురువు జెప్ప దగును గుహ్య జ్ఞానంబును
విశ్వ గురుని బోధ వినుర జీవ. 63

**భావము :–** పరమ రహస్యమైన పరమాత్మ యొక్క జ్ఞానాన్ని గురువుగా వచ్చినవాడు ఈ భూమిపైకి తెచ్చెను. అతను మాత్రమే రహస్యములలో కెల్లా రహస్యమైన జ్ఞానాన్ని చెప్పగలడు.

ఆ. వెదకి కానలేరు దేవదేవుని మీరు
విశ్వమంత నిండె విశ్వవిభుడు
ఆత్మవిద్య వలన అదియు తెలియదగు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 64

**భావము :–** ఈ విశ్వమంతా నిండి ఉన్న పరమాత్మను వెదికి పట్టుకో లేము. ఆత్మ విద్యను నేర్వడం ద్వారా మాత్రమే ఆ విషయం తెలుస్తుంది.

ఆ. దేవుడు లేక యున్న దేహంబు నిలువదు
దేహ హద్దులోనే దేహి గలడు

నరుని నడుపు ఆత్మ పురుషోత్తమునెరుగు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 65

**భావము :–** దేవుడు లేకుండా యుంటే ఈ దేహము నిలువదు. దేహం అనే హద్దులో దేహ పర్యంతం దేహియైన ఆత్మ గలదు. అతని చైతన్యం వలననే అన్ని పనులు జరుగును. జీవుల్ని నడిపించే ఆత్మయే, పరమాత్మను తెలియజేసి, ఆయనలో కలుపును.

ఆ. ఎవ్వరయిన నేమి ఎక్కడయిన నేమి?
చెప్పవలయు జ్ఞాని చేర్చి జెప్పె
తరచి తరచి జూడ తత్త్వంబు తెలియును
విశ్వ గురుని బోధ వినుర జీవ. 66

**భావము :–** జ్ఞాని అయిన గురువు నీకు ధర్మజ్ఞానాల గూర్చి వివరం చెప్పును. ఆయన ఎవరు, ఎక్కడుంటాడు, ఎలా ఉంటాడు అని తర్కించ వద్దు గానీ ఆయన చెప్పిన జ్ఞానము వెతకి పరిశోధిస్తే తత్త్వం అనగా నీవెవరో, ఆయనెవరో తెలియును.

ఆ. ఎన్ని దేహములైనను ఏ ప్రాణులైనను
మూడు ఆత్మలుండు మూర్ధమునన
ఎరుక గల్గి మీరు ఎంచి తెలియవచ్చు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 67

**భావము :–** ఈ విశ్వంలో ఎన్ని దేహాలున్నా, ఎన్ని ప్రాణులున్నా మూడు ఆత్మలైన **జీవాత్మ, ఆత్మ, పరమాత్మ**లు ఉండును. అవి మన తలలోనే గలవు. నీకు ఆ ఎరుక యుంటే వాటిని తెలియవచ్చును.

ఆ. దేహ మస్థిరములు దేహి సత్యమగును
ఆత్మ ధర్మమెల్ల అలవి యగును
నరులు తెలియగలరు నరపతి వలనను
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౬౮

**భావము :-** దేహాలన్నీ అశాశ్వతమైనవి, కానీ దేహి అనగా దేహాన్ని నడిపే ఆత్మయే ఖండఖండముగా గలదు. జీవులు వాడి పనితీరును జీవులందరికీ పతిగాయున్న పరమాత్మ మనిషిగా (గురువుగా) వచ్చినప్పుడే ఆత్మ ధర్మమంతా తెలుస్తుంది.

ఆ. మనసు నిలువకున్న మనిషి గెలువలేడు
అహము లుడగ కున్న అవదు యోగం
గురుని తెలియకున్న గురిపెట్టతగమురా
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౬౯

**భావము :-** మనసు అనే దానిని గెలవకుండా మనిషి బ్రహ్మయోగి కాలేడు. అహము లేకపోతేనే కర్మయోగం అవుతుంది. భగవంతుడిగా వచ్చిన గురువుని దేవునిగా పోల్చినపుడే భక్తి యోగం అవుతుంది. ఈ మూడు యోగాలే భగవద్గీతలో గలవు.

ఆ. జ్ఞాని జెప్ప వినని నరుడు మూర్ఖుడగును
వినిన నరుడు పెక్కు జ్ఞాని యగును
గురుని కన్న మిన్న గురియేది లేదయా
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౭౦

**భావము :-** జ్ఞానిగా ఉన్నవాడు చెప్తే వినకుండా ఉండే నరుడు మూర్ఖుడవుతాడు. ఒకవేళ వినియుంటే పెద్ద జ్ఞాని అగును. మనిషి గురి అంతా గురువు పైనే ఉండవలెను. అంతకంటే గురి ప్రపంచములోనే లేదు.

ఆ. మతము లెన్ని అయిన పథము యొక్కటే యుండు
పథము జూప గలదు పరము దారి
పథము జూప గలడు మహాత్మ గురుడట
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౭౧

**భావము :-** మతములెన్ని ఉన్నా దారి ఒక్కటే. పథము మాత్రమే మోక్షానికి దారిని చూపగలదు. ఆ దారిని చూపాలంటే ఎవ్వరికీ సాధ్యము గాదు గానీ, మన శరీరములను నడుపుచున్న "ఆత్మ" యే జన్మ తీసుకుని గురువుగా వచ్చి ఆ దారిని చూపగలదు.

ఆ. మాటలాడ వచ్చు మహిన ఎన్నైన
మాటలాడ నీవు మౌని గనవు
శూన్య ముద్ర యందు శూరుండు తెలియురా
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౭౨

**భావము :-** మాట్లాడటంకంటే వినటం అలవాటు చేసుకోవాలి. ఎక్కువగా మాట్లాడితే మౌనంగా అనగా గుహ్యంగా ఉన్న దేవున్ని కనుగొనలేవు. ఏకాగ్రంగా అనగా శూన్యంగా ఉండిపోతే శూరుడైన ఆ దేవుడు తెలుస్తాడు.

ఆ. రవ్వ అంత జీవుడు రాట్నమందు గలడు
తానె అన్ని దలచి దాని పొంది
కర్మ మూట తలన కట్టు గునుచు యుండు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 73

**భావము :-** రవ్వంత ఉన్న జీవులమైన మనం గుణచక్రం అనే రాట్నంలో అమరి ఉన్నాము. ఎన్నో పనులు చేస్తూ అహం పొంది, వాటిలో వచ్చే పాప, పుణ్య కర్మల మూటను తలలోనే ఉండే కర్మచక్రంలో ఉంచు కుంటున్నాము.

ఆ. మతము మారు నీకు మతియు గతియు లేదు
మతము కంటే పథము ముందు దెలియు
పథము లోన గలదు పరమ ద్వారంబు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 74

**భావము :-** మతము మారితే దేవుడు తెలుస్తాడనుకోకు. మతము కంటే పథము అనగా దేవుని మార్గం గొప్పది. ఆ మార్గంలోనే మోక్షద్వారం ఆహ్వానం పలుకుతుంది.

ఆ. మూడు గీతలు గలవు మూల గురుతుయందు
మధ్య గీత కుండు మధ్య గుర్తు
యతులు దెలియ గలరు యాయర్థ మేమని
విశ్వ గురుని బోధ వినుర జీవ. 75

**భావము :-** దేవునికి చిహ్నంగా ఉంచిన శివలింగము పైన మూడు విభూది రేఖలు మూడు ఆత్మలకు గుర్తుగా గలవు. అందులో మధ్య

గీతకు మధ్యాత్మ అయిన ఆత్మ గుర్తు గలదు. అదే ఆత్మ జీవాత్మ కర్మానుసారం అన్ని పనులు మన శరీరం ద్వారా చేయించుచున్నది. సాక్షిగా పరమాత్మ అంతటా గలడు.  అవియే పరమాత్మ, ఆత్మ, జీవాత్మలు.

ఆ. కర్మ తొలగిపోదు కష్ట విధములైన
జ్ఞాన అగ్ని వలన జ్ఞాని యగును
బ్రహ్మ విద్య ఒనరు పరమ అగ్ని వలనను
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౭౬

**భావము :-** ఎంత కష్టపడినా, ఏ విధంగానైనా సరే పాపపుణ్య కర్మలు తొలగవు, వాటిఫలితాలు తొలగవు. జ్ఞానాగ్నిని సంపాదించిన జ్ఞాని మాత్రమే ఆ కర్మలను తొలగించుకోగలడు. అటువంటి జ్ఞానాన్నే బ్రహ్మ విద్య అందురు. దానిని అందించువారు యోగీశ్వరులు మాత్రమే.

ఆ. అవని వచ్చునంట ఆనంద గురువంట
ధరణీ నిలుప నంట ధర్మ జ్ఞాని
సర్వ జనులు పోవు సర్వ గురుని వెంట
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౭౭

**భావము :-** ఈ భూమిపైకి **"ఆనంద గురువు"** అనే గురువు వస్తారని, ఆయన ఈ భూమిపై ధర్మాన్ని, జ్ఞానాన్ని తెలిపి ధర్మసంస్థాపన చేస్తారని శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వాముల వారు చెప్పారు.  'ఆనంద గురువు' వెంట అన్ని మతములవారు వెళ్ళి జ్ఞానాన్ని తెలుసుకుంటారు.

ఆ. ధర్మమునకు గ్లాని దాపురించిన రోజు
విశ్వగురుడు జేయు విస్రంభ మార్పు
దివ్య వెలుగు జిలుగు ధీటుగాను గలదు
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౭౮

**భావము :-** ధర్మమునకు ఎప్పుడైతే గ్లాని కలుగుతుందో, విశ్వగురుడైన దేవుడు విస్తారమైన మార్పు ఆయన బోధల ద్వారా చేస్తాడు. అప్పుడు ఆయన మనిషిగా వస్తాడు గానీ మనిషి కాదు. ఆయన చెప్పే జ్ఞాన వెలుగు అన్నింటినీ ధీటుగా తట్టుకుని నిలుచును.

ఆ. ధనము ధనమటంచు ధరణి ఆశలమీద
విర్ర వీగు వారు వెర్రి వారు
మరణ దినమున ధనము మహినయుందు మడియు
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౭౯

**భావము :-** ధనం, ధనం అని ఆశలమీద పలికేవారు అందరూ వెర్రివారితో సమానం. ఎందుకంటే మరణ దినమున నీ వెంట ఆ ధనము రాదు. అది ఇక్కడే అంటే ఈ భూమిపైనే మడియు అనగా పోతుంది.

ఆ. నిక్కమైన దారి నింగి పోలియుయుండె
ముక్తి త్రోవకు నిన్ను మోయుగలదు
వక్ర త్రోవలు నిన్ను వక్రవైపుకు జేర్చు
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౮౦

**భావము :-** జ్ఞాన దారి ఆకాశంవలె పరిధి లేకుండా ఉంటుంది. అదియే నిన్ను ముక్తి దారిలో తీసుకు వెళ్లగలదు. వక్రమైన మిగతా త్రోవలు నిన్ను ముక్తి మార్గాన్ని జేర్చలేవు. అందుకే జ్ఞానానికి మించిన పవిత్రమైనది ఈ ప్రపంచములో లేదు.

ఆ. సోమ జ్ఞాన దారి సొంపుగా నడిచేను
శుభ శోభ జగతి శుద్ధ మయెను
మూడు మతములొకటి మురిసేను జగతిలో
విశ్వ గురుని బోధ వినుర జీవ. 81

**భావము :-** చంద్రుడు జ్ఞానానికి గుర్తు కనుక, జ్ఞానాన్ని ఈ భూమిపై అందిస్తున్న త్రైత సిద్ధాంతాన్ని సోమసిద్ధాంతం అనవచ్చు. ఆ సిద్ధాంతం మోక్ష మార్గాన్ని జెప్పి జగతినే మోక్షమార్గాన పంపించుటకు వచ్చింది. మూడు మతముల వారు అందులో కలసి మెలసి యున్నారు.

ఆ. తిండి వలన పెరుగు తిరుగు శరీరంబు
గుణము వలన గుణియు గుప్తమనసు
మనసు నిలుపకున్న ముక్తి యోగము రాదు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 82

**భావము :-** తిండి వలన శరీరం పెరుగుతుంది. గుణము వలన మనసు పెరుగుతుంది, పని చేస్తుంది. మనస్సును నిలుపకుండా అంటే గుణములు అణచకుండా ఏ నియమాలు పెట్టుకున్నా దేవునిలో కలిసే యోగం అవదు.

ఆ. దేహ శుద్ధి గల్గు దేహ స్నానము వల్ల
దేహి శుద్ధి గల్గు ధీర జ్ఞానము వల్ల
శుద్ధి అయిన జీవి శుద్ధాత్ముడగునట
విశ్వ గురుని బోధ వినుర జీవ. 83

**భావము :-** శరీరము స్నానము వల్ల శుభ్రమవుతుంది. జ్ఞానము వలన జీవాత్మ శుద్ధి అవుతుంది. ఆ విధంగా జీవాత్మలమైన మనం శుద్ధ మవగానే పరమాత్మలో కలసిపోవుటకు అవకాశం వస్తుంది.

ఆ. మూడు గీత లమరె ముచ్చట అ(హ)ం చేత
వివర మరయుగలర వేగ బుధులు
తెలియ కర్మ మెల్ల వెలియు వేలార్చును
విశ్వ గురుని బోధ వినుర జీవ. 84

**భావము :-** మూడు ఆత్మల గుర్తులు మన చేతుల యందు గలవు. రెండు గీతలు కలసి జీవాత్మ, ఆత్మకు గుర్తులుగా మరియు దేనితోనూ కలవక వేరుగా ఒక గీత పరమాత్మ గుర్తుగా కలవు. వాటిని తెలుసుకుంటే మన పాప, పుణ్య కర్మ అంతా వెలసిపోయి లేకుండా పోవును.

ఆ. అన్న మేలనయ్య ఆకలియే లేక
ఆత్మ జ్ఞాన మేల ఆర్తి లేక
మూర్ఖ మనిషి కేల ముక్తి వివరములు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 85

**భావము :-** ఆకలి లేనివాడికి అన్నం రుచింపదు, అవసరం లేదు.

అలాగే శ్రద్ధ లేనివాడికి జ్ఞానం అవసరం లేదు. మూర్ఖునికి ఎందుకు ముక్తి గురించి. ముక్తి రహస్యములు చెప్పినా వాడికి అర్థం కావు.

ఆ. కుంభి నుద్ధరింప వచ్చె కృష్ణ విభుడు
క్రీస్తు మరల వచ్చె కృష్ణ పోలి
అతనె మరల వచ్చె ఆనంద గురువుగ
విశ్వ గురుని బోధ వినుర జీవ. 86

**భావము :-** భూమిని ఉద్ధరించాలని శ్రీకృష్ణుడిగా వచ్చాడు. ఆయనే మరలా పేరు మార్చి క్రీస్తుగా వచ్చాడు. ఇప్పుడు ప్రబోధానంద గురువుగా వచ్చారు. కనుక ముగ్గురు ఒక్కరే అని గుర్తించి, జ్ఞానం తెలిసి ధర్మము ఆచరించి, ఒక్కడే ముగ్గురుగా వచ్చిన ఆ ఒక్కరిలో కలువుము.

ఆ. చీకటొకటి గలదు చిక్కనైయుండగా
చిక్కి చిరిగి పోయె జీవియందు
దివ్య జ్ఞాన దివ్వె ధీరున్ని జేయురా
విశ్వ గురుని బోధ వినుర జీవ. 87

**భావము :-** అజ్ఞానమనే అంధకారం చాలా గాఢంగా అందరియందు ఉంది. దానివలన జీవుడు చిరాకుగా అయిపోయాడు. అటువంటి భయస్థునికి దివ్యమైన ఆత్మజ్ఞానమే ధీరత్వం ఇచ్చి మాయను చేధించ గలదు.

ఆ. తెలిసి ఉన్న దాని తెలియలేకుందురు
మరల తెలుపు దాని మహిన గురువు

జనులు వినరు వారి జన్మ వివరములు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 88

**భావము :-** త్రైత సిద్ధాంతం పురుషోత్తమ ప్రాప్తియోగములో 16, 17 శ్లోకాలలో కనిపిస్తున్నా తెలియలేక పోయారు, దానిని తెలిపేందుకు **శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల** వారు గురువుగా వచ్చారు. ఆయన జీవుల జన్మ విధానము, కర్మ విధానము అన్నింటినీ విడమరచి చెప్పినా మూర్ఖులు వినడం లేదు.

ఆ. గుణములన్న గాని గుణ అతీతుడువాడు
నెమలి పింఛమమరె నెలవు చిహ్నం
పురుషుడొక్కడుండు పుడమి జీవులలోన
విశ్వ గురుని బోధ వినుర జీవ. 89

**భావము :-** భగవంతుడుగా వచ్చిన శ్రీకృష్ణుడు గుణములతో ప్రవర్తించినట్లు కనిపించినా సత్వ, రజో, తమో గుణములకు అతీతుడు అగును. అందుకే ఆయన మూడు రంగులు గల నెమలిపింఛాన్ని ధరించి, నెమలి పింఛంలో నాల్గవరంగైన గుణాతీత చిహ్నంగా కూడా ధరించి నేను యోగులకే యోగిని, యోగీశ్వరున్ని అని తెలియజేశారు.

ఆ. ఉచ్ఛ నీచ గతులు ఉండు పుడమినందు
నాటి నుండె గలవు నరుల వెనుక
కర్మ పత్రమందు కట్టె సిద్ధపరచి
విశ్వ గురుని బోధ వినుర జీవ. 90

**భావము :–** ఉచ్ఛ నీచ గతులు అయిన స్వర్గ, నరకములు ఈ భూమిపైనే గలవు. జనులు పుట్టిన దగ్గర నుండి అవి వారి వెనుకనే గలవు. వారి కర్మపత్రంలో అవి నిండి ఉన్నవి. వాటిని అనుభవించిగాని లేదా జ్ఞానం ద్వారా అనుభవించకుండా చేసుకోవటం గానీ చేయవచ్చును.

ఆ. బోధ వినియు దెలుప బోధకుడగుతాను
వినని గనని బోధ విప్పు గురువు
ఘనులు దెలుప గలరె ఘనముగా వివరమ్ము?
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౯౧

**భావము :–** ఎక్కడైనా విన్నదానిని తిరిగి జెప్పువాడు బోధకుడు అంటారు. ఎక్కడా ఎవరూ చెప్పని బోధను చెప్పవాడు 'గురువు' అవుతాడు. బోధకునికి, గురువుకి తేడా ఘనులుగా ఉన్నవారు తెలియగలరా?

ఆ. చేట గలదు చేత చేటు చెయ్యగ నీకు
చేట లేకపోతే చేటు లేదు
చేట లేదు కనుక చేవ గలిగె నీకు
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౯౨

**భావము :–** చేట అనగా ఆహారాన్ని వండే ముందు శుద్ధి చేసే పనిముట్టు. అటువంటి చేటను కర్మ కూడలిగా పెద్దలు చెప్పారు. చేట అనే కర్మ నీకు లేకపోతే నీకు బాధ లేదు. అంటే అనుభవించే పని ఉండదు. తద్వారా నీకు జన్మరాహిత్యం అనే చేవ గలిగి ముక్తిని పొందగలవు.

ఆ. దూరయు గలదు ఒంటె సూది బెజ్జమునందు
తీయవచ్చు తైలము తేట జలమునందు
తేట పరచగలమె తెలివిలేని జనుల
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౯౩

**భావము :–** సూది బెజ్జములోనికి ఒంటె దూరగలదు, నూనెను నీటినుండి తీయవచ్చు, కానీ మూర్ఖుని మనసు రంజింపజేసి జ్ఞానమార్గములోకి లాగటం చాలా కష్టం. అంటే దుస్సాధ్యమైన పై రెండు ఉదాహరణలు జరగటం చాలా కష్టం కానీ జరిగినా జరగొచ్చు. మూర్ఖున్ని మాత్రం మార్చలేము.

ఆ. గుణము గలదు సింహగుణము పోలి తలలో
మాయ యుండు దాని మహిమ గనుము
ప్రతిమ వెనుక అమరె పరిధి యుండె గనుక
విశ్వ గురుని బోధ వినుర జీవ. ౯౪

**భావము :–** దేవుని ప్రతిమ వెనుక సింహపు తలగల్గిన సింహతలాటం, మన తలలో యున్న మాయకు గుర్తుగా పెట్టడం జరిగింది. నీవు గుణముల రూపంలో ఉన్న మాయను ముందు జయిస్తే, తరువాత దేవుడు తెలియబడతాడని ప్రతిమ వెనుక సింహము వంటి బలము గలిగిన మాయను చిహ్నముగా పెట్టారు.

ఆ. సాధు కాదు అనుచు సంతమందురు
ఆంగ్లమందు సిగ్నెచరని యుండు

హిందీ యందు దశ్కతంఖ్తు బుధులు వారు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 95

**భావము :-** సంతకము అనే పదంలో "సంత" అనగా "సం" అంటే మంచి జ్ఞానం "అంతక" అంతమైపోయింది అని అంగీకరించి పెట్టేదే సంతకము. ఇచ్చట "ము" అనే పదం పద సమాప్తి కొరకు పెట్టబడింది. అదే విధంగా 'Signature' అనే పదంలో sig=significance గుర్తింపు, 'nature' అనగా ప్రకృతి. మొత్తం అర్థము నీవు కాదు ప్రకృతి గుర్తింపే అని అర్థము కలదు. అలాగే "దశ్కత్" అనగా పది ఇంద్రియముల కథే తప్ప నీ గొప్పతనం కాదు అని అర్థము.

ఆ. త్రయిత గీత గలదు త్రయిత చిహ్నములుగ
నేత్ర మందు గలదు నెమకి జూడ
విశ్వమంత నిండె విశ్వ శక్తి గురుతు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 96

**భావము :-** మూడు ఆత్మలకు గుర్తుగా గల గీతలు ప్రతి మనిషి అరచేతిలో గలవు. అలాగే కళ్ళలో కూడా పరమాత్మ, ఆత్మ, జీవాత్మ గుర్తులు గలవు. అక్కడ ఇక్కడ అని కాకుండా దేవుని చిహ్నము విశ్వమంతా గలదు.

ఆ. గురువు వచ్చె యిలన గుట్టురట్టులు జెప్ప
మాయ గుట్టు రట్టు మట్టు బెట్టె
గురుతు పట్ట గలమె గుహ్య గురువు గుట్టు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 97

**భావము :-** గురువు భూమియందు ఉండి మాయ యొక్క గుట్టు అంతా చెప్పి, అది మన తలలో గుణముల రూపములో గలదని దానిని గురు శరణాగతి వలననే వదిలించుకోవచ్చునని చెప్పును. ఆ విధంగా బోధలు చెప్పే గురువును గుర్తు పట్టగలమా!

ఆ. అహము కలిగి జీవి అన్ని మూటలు పెంచి
మూట దించ లేక మరల యెత్తె
కర్మ మూట దించు మర్మ మెరిగి నీవు
విశ్వ గురుని బోధ వినర జీవ. ౯౮

**భావము :-** అహము పొంది రవ్వంత యున్న జీవుడు కర్మ (పాప, పుణ్యములు) అనే మూటలను సంపాదించుకుని కర్మ పత్రాన్ని నింపుకుంటున్నాడు. కర్మలు దించుకోలేక మరలా జన్మించి మళ్ళీ ఆ మూటను ఎత్తుకుంటున్నాడు. ఆ కర్మ మూటలు దించే మార్గము ఇప్పుడు తెలియబడుచున్నది. తెలుసుకునే ప్రయత్నం చేయి! విశ్వగురుని బోధ అందుకో!!

ఆ. మూడు గుణములమరె ముచ్చటగ తలన
గుణము వలన జరుగు పనుల యిలన
పనులు వలన గలుగు ఫలితములు పిదప
విశ్వ గురుని బోధ వినర జీవ. ౯౯

**భావము :-** మూడు గుణములైన సత్వ, రజో, తమో గుణములు గుణ చక్రంలో మన తలలోనే గలవు. గుణముల ప్రేరేపణ వలననే పనులను

దేహాలు ఆత్మ చైతన్యం ద్వారా చేస్తున్నాయి. ఆ పనులలో వచ్చే ఫలితములైన కష్ట సుఖములు పాప, పుణ్య కర్మల వలననే జరుగును.

ఆ. జీవకణములందు జీవి బలముయేది
కణములన్న శవము గుణముయేది
కణములెన్ని తరిగె ఖననమునకు ముందు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 100

**భావము :-** జీవకణములలో ఉన్న జీవులమైన మన బలమెవ్వరు? శవములోనూ ఉన్నవి కణములే అయినా బలము లేకపోవటం వలనే కదా మరణ శరీరము లేవలేక పోతున్నది. అలాగయితే శవాన్ని ఖననం లేదా దహనం చేసేముందు ప్రాణం పోవటం వలన ఎన్ని కణాలు తరిగాయో చెప్పగలరా? చెప్పలేరు, ఎందుకంటే ప్రాణంతో పాటు అణురహితములైన ఆత్మ, జీవాత్మలు పోవును కనుక.

ఆ. ఉరుము యందు గలదు ఉత్తమ జ్ఞానము
అట్లు వినియె ఇనుడు గగన మందు
వినిన పిదప జెప్పె విప్పి మనువునకు
విశ్వ గురుని బోధ వినుర జీవ. 101

**భావము :-** జ్ఞానం వినాలంటే శబ్దం అవసరం. ఆకాశమునుండి శబ్దము ఉత్పన్నమైనది. అది ఉరుముగా మనం అనుకుంటే ఆ శబ్దములోనే జ్ఞానం ఉంది. కానీ భాషలేని శబ్దమును మనం అర్థము చేసుకోలేక పోవుచున్నాము. వాటి వివరణంతా కూడా **శ్రీశ్రీశ్రీ ఆచార్య**

**ప్రబోధానంద యోగీశ్వరుల** వారి గ్రంథములు చదివితే వివరణ దొరుకును.

ఆ. రక్షక భటులంచు రక్షింప జనులను
రోషముండ రాదు ఈశునందు
జ్ఞాన మాచరించి జ్ఞేయము తెలియురా
విశ్వ గురుని బోధ వినుర జీవ. 102

**భావము :-** పోలీసులను, జనాలను శాంతి భద్రతలను కాపాడమని నియమించారు. కానీ వారికి లాఠీలు త్రిప్పి, రాజసం ప్రదర్శించాల్సి ఉంటుంది. కానీ యోగుల ముందర, యోగీశ్వరులుగా వచ్చిన గురువు ముందు లాఠీలు త్రిప్పి వారిని అవమానించరాదు. గురువు వద్ద జ్ఞానాన్ని పొంది మోక్షాన్ని చేరాలి.

ఆ. గడ్డి గుడ్డి మేసి గట్టు జేరగలేక
గడ్డి లోని దుమికె జడ్డి గొఱ్ఱె
గుట్టు రట్టు జెప్ప గురువు యిలకు వచ్చె
విశ్వ గురుని బోధ వినుర జీవ. 103

**భావము :-** ఏదో ఉన్నాములే, అందరిలాగే మనమూ చేద్దాం అని ఏదో వక్రదారి పట్టి తినటానికి యోగ్యం గాని బురదతో నిండియున్న గడ్డిలో దూకిన గొఱ్ఱెలాగ ఉండకూడదు. ఈ భూమిపైకి గురువు వచ్చాడు. ఆయన వద్దకు పొండి.

ఆ. మ్రొక్కు చుంటి నేను ముదముతోడ గురుని
మోక్ష మరయు గురుని మొక్కు చుంటి
పద్య రచన జేసె ఆత్మ తోడుగ నేను
విశ్వ గురుని బోధ వినుర జీవ 104

**భావము :–** ఆత్మతోడుగా ఈ పద్య రచన చేసితిని. మోక్షము పొందాలని ఆనందగురువుకి మ్రొక్కుచుంటిని. దేవుడే గురువుగా వచ్చిన వారిని మ్రొక్కుచున్నాను. పరమాత్మయందు లీనమై జన్మరాహిత్యమును పొందగలనని.

ఆ. ఎన్ని జన్మలెత్తి ఏమి ఫలమురా?
తల్లితండ్రి నీవు తెలియపోతె
తల్లి తెలిసి నీవు తండ్రి చేరుగొనుము
విశ్వ గురుని బోధ వినుర జీవ 105

**భావము :–** ఎన్ని జన్మలెత్తినా, ప్రకృతిని తల్లిగా, పరమాత్మను తండ్రిగా పోల్చలేకపోయిన ఫలితముండదు. ప్రకృతినే మాయ అందురు. మాయ యైన తల్లిని తెలిస్తే తద్వారా తండ్రి అయిన పరమాత్మను చేరవచ్చు.

ఆ. వివిధ నిధులు గల్గు విధి వలన యిలన
గని గలదు ఘనముగ గనుము మహిన
గనిని జూపగలడు జ్ఞానిగ గురువట
విశ్వ గురుని బోధ వినుర జీవ 106

**భావము :-** విధి (కర్మ సంపాదన) వలన ప్రపంచ పరముగా నిధులు (ధనము, బంగారము) దొరకవచ్చుగానీ, జ్ఞానము అనే గని ముందు ఆ నిధులు వ్యర్థమవుతాయి. నిధి తరిగిపోతుంది గానీ గని తరగదు. అటువంటి జ్ఞాన గనిని భగవంతుడుగా వచ్చిన గురువే చూపగలడు.

ఆ. జనన మరణ ఘటన జాగులేక జరుగు
జనులు దాట లేరు జ్ఞాని గాక
జ్ఞాని అగును జనుడు జ్ఞానాభిలాషియై
విశ్వ గురుని బోధ వినుర జీవ 107

**భావము :-** జనన, మరణము అనే ఘటనలు ఆలస్యము లేకుండా జరుగుతాయి. వాటిని దాటాలంటే జ్ఞానిగా మారితేనే సులువు అగును. అయితే ఆ జ్ఞానము 'శ్రద్ధ' వలననే లభ్యమవుతుంది.

ఆ. చావు చావు అనిన జడిచి పోదురుగాక
చావు దాట గలరె చాటు బెట్టి
చాటు లెన్ని యున్న చావు తప్పదరన్న
విశ్వ గురుని బోధ వినుర జీవ 108

**భావము :-** చావు అనగానే అందరూ భయపడుతారు. భయపడినా అది నిన్ను వరించక తప్పదు. ఎన్ని విధానాలు అవలంభించి దానిని తప్పించుకోవాలన్నా అది నిన్ను కబళించక మానదు. మరి దానికి ఎందుకు భయపడాలి?

# చివరి మాట!


జ్ఞాన అన్వేషకులారా! మీరు పద్యాలన్నింటినీ చదివి ఉంటారు. ఈ పద్యాలలో ఉండే జ్ఞానం అంతా త్రైతసిద్ధాంత గ్రంథములలోనిదే. గ్రంథాలన్నింటిలో ఉండే జ్ఞానం పద్యరూపంలో వ్రాయటం కుదరలేదు. నా ఆత్మ ఇంతే వ్రాయించింది. ఎన్నో జ్ఞాన విషయములు గలవు. వాటినన్నింటినీ పద్యరూపంలో వ్రాయటం పెద్ద సాహసమే అగును. **శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల** వారు చెప్పిన సంచలనాత్మక విషయాలను కొన్నింటినైనా పద్యరూపంలో వ్రాస్తే బాగుంటుందేమో అనే ఆలోచన జీవునిగా వచ్చింది. దానిని కార్య రూపం దాల్పింప జేసి మీ చేతిలోని పద్య గ్రంథంగా వ్రాయించింది నా ఆత్మ చైతన్యం. మీకు త్రైతసిద్ధాంత గ్రంథములను పరిచయం చేసేందుకు ఈ గ్రంథము ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను. శ్రీ స్వామి వారు వ్రాసిన 75 గ్రంథములలో ఉన్న జ్ఞానమే సంపూర్ణము. వాటిని చదివే ప్రయత్నం చేసేందుకు గాను ఈ పద్యములు ఉపయోగపడతాయని భావిస్తూ ముగిస్తున్నాను.

చదవండి!

**త్రైత సిద్ధాంతం సూపర్ సైన్స్**

రచయిత : **ధన్వంతరి** M.Sc


ప్రబోధ సేవా సమితి
ప్రబోధ సేవా సమితి (P.S.S.)
(Estd in 1978 - Regd.No.: 304/1991)
e-mail id : info@thraithashakam.org
www. thraithashakam.org


ఇందూ జ్ఞానవేదిక
ఇందూ జ్ఞానవేదిక (I.G.V)
(Estd in 1978 - Regd.No.: 168/2004)
e-mail id : info@thraithashakam.org
www. thraithashakam.org

మూలకర్త

త్రైత సిద్ధాంత ఆదికర్త

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు

# సువార్త క్రైస్తవ సంఘం

SKS

Regd.No:159/2015

**సువార్త క్రైస్తవ సంఘం (S.K.S)**

(Regd.No.: 159/2015)

చిన్నపొడమల(గ్రా), తాడిపత్రి(మం), అనంతపురం(జిల్లా), ఆంధ్రప్రదేశ్-515411

e-mail id : info@suvarthakraisthavasangham.org

*www. suvarthakraisthavasangham.org*

మూలకర్త

త్రైత సిద్ధాంత ఆదికర్త

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు

# ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ

KHUDA ISLAMIC SPIRITUAL SOCIETY

K.I.S.S

**ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ (K.I.S.S)**

(Regd.No.: 459/2011)

చిన్నపొడమల(గ్రా), తాడిపత్రి(మం), అనంతపురం (జిల్లా), ఆంధ్రప్రదేశ్-515411

e-mail id : info@khudaislamicspiritualsociety.org

*www. khudaislamicspiritualsociety.org*

మూలకర్త

త్రైత సిద్ధాంత ఆదికర్త

**శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు**

# ద్రావిడ శ్రేష్ఠి సంఘం

ద్రావిడ
శ్రేష్ఠి
సంఘం

మధ్యాత్మ
వార్తకుడు

జీవుడు
శ్రేష్ఠి

దేవుడు
గుప్త

**ద్రావిడ శ్రేష్ఠి సంఘం** (D.S.S)

**(Regd.No.: 266/2015)**

కృష్ణానగర్ కాలనీ, కొత్తకోట (మం), మహబూబ్‌నగర్ (జిల్లా), తెలంగాణ-509381

e-mail id : info@dravidashreshtisangham.org

***www.dravidashreshtisangham.org***

మూలకర్త

త్రైత సిద్ధాంత ఆదికర్త

**శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు**

# రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం




**రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం** (R.B.D.B.S)

**(Regd.No.: 309/2015)**

H.No.**12-13-102, తార్నాక, హైదరాబాద్, తెలంగాణ-500 007.**

e-mail id : info@ravanabrahmadravidabrahmanasangham.org

***www.ravanabrahmadravidabrahmanasangham.org***